తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

సోమవారం

15 ఏప్రిల్ 2024

సంపుటి : 01

సంచిక : 317

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## అభివృద్ధిపై చర్చకు సిద్ధమేనా

– బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

తరంగాలు–హైదరాబాద్

దేశంలో పదేండ్లలో జరిగిన అభివృద్ధిపైనా, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాల ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధిపైనా చర్చించేందుకు సిద్ధమేనా? అని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి సవాల్ విసిరారు. ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు ఖర్గే వచ్చినా, రాహుల్‌గాంధీ వచ్చినా చర్చించేందుకు కేంద్రమంత్రిగా తాను రెడీగా ఉన్నానని చెప్పారు. వికసిత్ భారత్ పేరుతో ప్రధాని మోడీ విడుదల చేసిన సంకల్ప పత్రం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఉందన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వచ్చే ఐదేండ్లలో పేదలు, మహిళలు, యువకులు, రైతులపై వచ్చే ఐదేండ్లలో దృష్టి పెట్టి పనిచేస్తామన్నారు. -మిగతా 2 లో

# బీజేపీ ఓటమి ఖాయం



బీజేపీ హామీలన్నీ చెల్లని బ్యాంకు చెక్కులా ఉన్నాయి

– అంబేద్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి



తరంగాలు–హైదరాబాద్

పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ ఓడిపోవడం ఖాయమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. దేశంలో ఇరవై ఏండ్ల కిందటి చరిత్ర పునరావృతమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈసారి బీజేపీ ఓడిపోతుందనీ, ఇండియా కూటమి విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదివారం హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి సీఎం రేవంత్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు. 2004లో షైనింగ్ ఇండియా మ్యానిఫెస్టోతో పోటీకి దిగిన బీజేపీ ఇప్పుడు (2024) వికసిత్ భారత్ పేరుతో అదే పాత ప్రయోగం చేస్తోందన్నారు. అప్పుడు వరుసగా రెండుసార్లు అధికారంలో ఉన్న బీజేపీ పాలనను సోనియాగాంధీ నేతృత్వంలో దేశ ప్రజలు తిరస్కరించారని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా అదే పునరావృతమవు తుందన్నారు. అప్పటిలాగే వరుసగా రెండుసార్లు అధికారంలో ఉన్న బీజేపీని -మిగతా 2 లో

# ఊసేలేని నిరుద్యోగ యువత ఆకాంక్షలు

- జాడలేని రైతు మద్దతు
- జమిలి ఎన్నికలు అమలు చేస్తా
- సంకల్ప్ పత్ర్ పేర 14 అంశాలతో బీజేపీ మ్యానిఫెస్టో
- విడుదల చేసిన ప్రధాని మోడీ, అమిత్ షా, నడ్డా, రాజ్ నాథ్ సింగ్, నిర్మలాసీతారామన్



తరంగాలు–న్యూఢిల్లీ

రైతులకు బీజేపీ గతంలో వాగ్దానం చేసిన కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)ను మ్యానిఫెస్టో నుంచి తొలగించింది. అలాగే నిరుద్యోగ యువత ఆకాంక్షలను సైతం మ్యానిఫెస్టోలో పొందుపరచలేదు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో 'సంకల్ప్ పత్ర్' పేరుతో 14 అంశాలతో కూడిన మ్యానిఫెస్టోను ఆదివారం నాడిక్కడ బీజేపీ ప్రధాన కార్యాలయంలో కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, నిర్మలా సీతారామన్, ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డాతో కలిసి ప్రధాని మోడీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ బీజేపీ ఆలోచన ఎప్పుడూ దేశాభివృద్ధి కోసమేనని అన్నారు. బీజేపీ పాలనలో అభివృద్ధి, సంస్కృతి రెండింటికీ ప్రాధాన్యం ఇచ్చామని వెల్లడించారు. మానవ కల్యాణం, ప్రపంచ హితం కోసం ఎప్పుడూ ముందుంటామన్నారు. దేశాభివృద్ధికి అవినీతి ఆటంకంగా మారిందన్నారు. నాలుగు స్తంభాలతో -మిగతా 2 లో



## కవితను కలిసిన కేటీఆర్

- నేడు కోర్టులో హాజరుపర్చనున్న సీబీఐ

తరంగాలు–న్యూఢిల్లీ

ఢిల్లీ లిక్కర్ స్కాం వ్యవహారంపై సీబీఐ కస్టడీలో ఉన్న కవితను సోదరుడు కె.తారకరామారావు కలిశారు. ఢిల్లీ లోధి రోడ్ జవహర్ లాల్ నెహ్రూ మార్గ్ లోని సీబీఐ ప్రధాన కార్యాలయంలో కవిత భర్త అనిల్, న్యాయవాది మోహిత్ రావులతో కలిసి కేటీఆర్ కవితను సాయంత్రం ఆరు గంటలకు కలిశారు. దాదాపు 40 నిమిషాలకు పైగా కవితో మాట్లాడారు. తమ విచారణలో -మిగతా 2 లో



## రేవంత్‌రెడ్డి రాజకీయ సమర్థుడు

- బీజేపీలోకి వస్తే ఫ్రెండ్‌గా స్వాగతిస్తా
- కాంగ్రెస్‌లోనే ఉంటే అసమర్థుడైపోతాడు
- బీజేపీ ఎంపీ డి.అర్వింద్‌కుమార్ హాట్ కామెంట్స్

తరంగాలు–హైదరాబాద్

సీఎం రేవంత్‌రెడ్డి పార్టీలు మారినా ఒక్కో మెట్టు ఎక్కుతూ రాజకీయంగా ఎదిగిన సమర్థుడని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ కొనియాడారు. కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు లేదనీ, ఇంకా 15 ఏండ్ల రాజకీయ జీవితమున్న ఆయన ఆ పార్టీలో ఉంటే -మిగతా 2 లో



## లౌకిక శక్తుల గెలుపే దేశానికి రక్ష

- బీజేపీది మతాల మధ్య చిచ్చురేపే కుట్ర
- గత ఎన్నికల వాగ్దానాల మాటేమిటి?:
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. వీరయ్య

తరంగాలు–నర్సంపేట

గత పార్లమెంటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా.. ప్రజల్లో మతాల పేర చిచ్చురేపుతున్న మతోన్మాద బీజేపీని ఓడించి వామపక్ష, లౌకిక శక్తులను గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) హన్మకొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వాసవి కళ్యాణ మండపంలో కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించిన పార్టీ -మిగతా 2 లో


# రాముడి పేర బీజేపీ ఓట్ల రాజకీయం

- పార్లమెంట్ ఎన్నికలపై నోవాటెల్ హౌటల్‌లో సమీక్ష
- పదేండ్లలో ప్రజలకు బీజేపీ చేసిందేమీ లేదు
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

తరంగాలు–శంషాబాద్



ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వ పదేండ్ల పాలనలో దేశంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని, రాముడి పేరుతో బీజేపీ ఓట్ల రాజకీయం చేస్తోందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలోని నోవాటెల్ హౌటల్‌లో కాంగ్రెస్ కీలక నేతలతో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సమక్షంలో సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, ఇంకా ఖరారు -మిగతా 2 లో



## మోడీ చుట్టూ భజనపరులు

–ప్రజా సమస్యలు పట్టని ప్రధాని

–ప్రజా సమస్యలు పట్టని ప్రధాని

–కేవలం అధికారాన్ని అనుభవిస్తున్నారు

తరంగాలు–జలోర్

ప్రజలు, వారి సమస్యల నుంచి ప్రధాని మోడీ దూరమయ్యారని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ఆరోపించారు. మోడీ విస్తృత అధికా రాలను అనుభవిస్తున్నారని, ఆయన చుట్టూ ఉన్నవారు నిజం చెప్పడానికి భయపడుతున్నారని అన్నారు. "దేశ అతిపెద్ద సమస్య ద్రవ్యోల్బణం. మోడీజీ దాన్ని కూడా అర్థం చేసుకోలేకపో తున్నారని నేను నమ్ముతున్నాను" అని ప్రియాంక గాంధీ -మిగతా 2 లో

## బీజేపీ ఓటమి ఖాయం

(మొదటి తరువాయి)

తిరస్కరించి, రాహుల్‌గాంధీ నేతృత్వంలో దేశ ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. అప్పుడే తమ కష్టాలు తీరుతాయం టూ, అంబేద్కర్ కలలు నిజమవుతాయంటూ.. దేశ ప్రజలు ఎంతో ఆశగా చూస్తున్నారని తెలిపారు. ఈసారి బీజేపీ ప్రకటించిన మ్యాని ఫెస్టోలోని హామీలన్ని చెల్లని బ్యాంకు చెక్కులా ఉన్నాయని ఎద్దేవా చేశారు.

## అభివృద్ధిపై చర్చకు సిద్ధమేనా

(మొదటి తరువాయి)

మరో ఐదేండ్ల పాటు ప్రజలకు ఉచిత రేషన్ బియ్యాన్ని అందిస్తామని తెలిపారు. తెల్లరేషన్‌కార్డు లేని మధ్యతరగతి వృద్ధులకు ఆయుష్మాన్ భారత్ కింద వైద్యం అందిస్తామని చెప్పారు. రాబోయే ఐదేండ్లలో 3 కోట్ల ఇండ్లను పేదలకు నిర్మించి ఇస్తామని ప్రకటించారు. దేశవ్యాప్తంగా జనగణన పూర్తయిన తర్వాత మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు. పోస్టాఫీసులను సోషల్ సెక్యూరిటీ కేంద్రాలుగా ఉపయోగించాలనీ, వాటిని గ్రామీణ బ్యాంకులుగా అభివృద్ధిచేయాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. విదేశాల్లో మాదిరిగానే మనదేశంలోనూ వన్ నేషన్..వన్ ఎలక్షన్ అవసరముందన్నారు. అధికారంలోకి వస్తే 370 ఆర్టికల్ రద్దును ఎత్తేస్తామనీ, ట్రిపుల్ తలాఖ్‌ను అమలు చేస్తామని చెప్పడానికి సిగ్గుండాలని విమర్శించారు. రైతులకు రుణమాఫీ, ఉచిత ఎరువులు, నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెరిపించడం, దళిత సీఎం, కేజీటూ పీజీ విద్య, తదితర హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నేతలకు చెక్ బౌన్సులు, ఐటీ ఎగ్గొట్టడం, బ్యాంకులను మోసం చేసే అలవాటు ఉందని చెప్పారు.

## కవితను కలిసిన కేటీఆర్



(మొదటి తరువాయి)

సీబీఐ అడుగుతోన్న ప్రశ్నలపై ఆరా తీశారు. అలాగే ఎంటి పరిస్థితు ల్లో మనోధైర్యం వీడొద్దని, తాము తోడుగా ఉంటామని ధైర్యం చెప్పారు. సోమ వారం ట్రయల్ కోర్టు ముందు హాజరుపరిచే సందర్భంలో కోర్టు దృష్టికి తెచ్చే అంశాలపై చర్చించారు. అనంతరం భర్త అనిల్ తో కవిత కాసేపు మాట్లాడారు.

సుదీర్ఘంగా విచారణ.. కవితను ఆదివారం సీబీఐ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. ఉదయం, మధ్యాహ్నం రెండు దఫాలుగా ఆమె వాంగ్మూలాన్ని రికార్డు చేశారు. లిక్కర్ స్కాంలో సంబంధమే లేకపోతే%ౌ% అరబిందో కంపెనీ డైరెక్టర్ శరత్ చంద్రా రెడ్డితో జరిగిన లావా దేవీల సంగతి ఏంటనీ ప్రశ్నించారు. మహబూబ్ నగర్ లోని రూ.14 కోట్ల వ్యవసాయ భూమిని శరత్ చంద్రారెడ్డి కొనుగోలు చేసేలా ఎందుకు ఒత్తిడి చేశారని ఆరా తీశారు. అది కూడా నిజం కాకపోతే.. శరత్ చంద్రా రెడ్డికి చెందిన అరబిందో గ్రూప్స్ ఆఫ్ కంపెనీ మహిర వెంచర్స్ ప్రయివేట్ లిమిటెడ్ నుంచి ఈ కొనుగోలు జరిగింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ఈ అంశాలను పక్కన పెడితే%ౌ% తెలంగా ణ జాగృతి కి సీఎస్ఆర్ రూంలో శరత్ చంద్రా రెడ్డి ఇచ్చిన రూ. 80 లక్షలపై పలు ప్రశ్నలు సందించారు. 2021 మార్చిలోనే అరబిందో రియాలిటీ అండ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ప్రయివేట్ లిమిటెడ్ ద్వారా జరిగిన బ్యాంక్ ట్రాంజక్షన్స్ ను కవిత ముందు పెట్టారు. మరోవైపు రౌస్ ఎవెన్యూ కోర్టు ఇచ్చిన కస్టడీ సమయం ఆదివారంతో ముగియడంతో కవితను సోమవారం ఉదయం 10 గంటలకు సీబీఐ అధికారులు కోర్టులో హాజరుపరుచనున్నారు.

## రేవంత్‌రెడ్డి రాజకీయ సమర్థుడు

(మొదటి తరువాయి)

**అసమర్థుడైపోతాడని** అన్నారు. ఆయన బీజేపీలోకి వస్తే ఒక ఫ్రెండ్‌గా స్వాగతిస్తానని చెప్పారు. తమ పార్టీలోకొస్తే ఫస్ట్ ప్లేస్ ఇస్తారా? లేదా? అనేది పార్టీ పెద్దల చేతుల్లో ఉంటుందని స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈసారి కవిత బరిలో లేకపోవడంతో నిజామాబాద్‌లో లిక్కర్ ఫ్రీ ఎన్నికలు జరుగుతాయంటూ వ్యాఖ్యానించారు. ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు చెందిన ఇద్దరు కాంగ్రెస్ పెద్దలు రైతు బంధు డబ్బులను తమ కోసం తరలించుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలపై క్లారిటీ లేదనీ, రేవంత్‌రెడ్డి చేద్దామన్నా అక్కడ బడ్జెట్ లేదని చెప్పారు. బీఆర్ఎస్ లాగానే.. కాంగ్రెస్ తెలంగాణ ప్రజలను పచ్చిగా మోసం చేసిందని విమర్శించారు. వడ్లను రైతులెవ్వరూ అమ్ముకోవద్దనీ, తాను వచ్చాక రూ.500 బోనస్ ఇస్తానని రేవంత్‌రెడ్డి చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. రైతులకు బోనస్ ఇవ్వడానికి ఇంకా డిసెంబర్ 9 రాలేదా? అని ప్రశ్నించారు. వరి ధాన్యాన్ని కూడా సరిగా కొనడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలతో ఆ పార్టీకి అభ్యర్థులు కూడా దొరకడం లేదనీ, పనికిమాలినోళ్లకు టికెట్లు ఇచ్చారని దెప్పిపొడిచారు. దేశంలో కాంగ్రెస్‌కు 30 సీట్లు కూడా దాటవన్నారు. ట్యాపింగ్ విషయంలో తప్పు చేస్తే జైల్లో వేయాలిగానీ రోజుకోఅంశంపై మాట్లాడటమేంటని ప్రశ్నించారు. ఆప్‌కీ అదాలత్‌ను రెండు దశాబ్దాలుగా చూస్తున్నాననీ, రేవంత్‌రెడ్డి షో బాలీవుడ్ కమెడీయన్ రాజ్‌పాల్ యాదవ్ షోలాగా అనిపించిందని ఎద్దేవా చేశారు. సుపారీ గురించి అడగ్గా%ౌ%పొద్దున ఒక ల్యాండ్ గురించి మాట్లాడి సాయంత్రం సెటిల్‌మెంట్ చేసుకోవడమే సుపారీనా? అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అలాంటి సెటిల్‌మెంట్లు రేవంత్‌రెడ్డికి బాగా తెలుసునని చెప్పారు. భవిష్యత్తు లేని కాంగ్రెస్‌లోకి తాను పోతానని కేటీఆర్‌కు ఎలా అనిపించిందోనన్నారు.

# ఊసేలేని నిరుద్యోగ యువత ఆకాంక్షలు

(మొదటి తరువాయి)

సంకల్ప్ పత్ర'కు పునాదులు వేశామని తెలిపారు. యువశక్తి, నారీశక్తి, గరీబ్, కిసాన్‌ను దృష్టిలో ఉంచుకుని దీనిని తయారు చేశామని వెల్లడించారు. దేశ యువత ఆకాంక్షలను తమ సంకల్ప్ పత్ర్ ప్రతిబింబిస్తున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. మ్యానిఫెస్టోలో ప్రధాన అంశాలు వన్ నేషన్ వన్ ఎలక్షన్, మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేస్తామని పేర్కొంది. పెట్రోల్ ధరలు తగ్గిస్తామని, పెట్రోలు వినియోగాన్ని అవకాశం ఉన్నంత మేరకు తగ్గిస్తామంది. 2036లో ఒలింపిక్స్ దేశంలో నిర్వహించేందుకు ప్రయత్నం చేస్తామంది. ఉచిత రేషన్‌ను వచ్చే ఐదేండ్లు కూడా అందిస్తామంది. 70 ఏండ్లు పైబడిన వృద్ధులను ఆయుష్మాన్ భారత్‌లో చేరుస్తామని తెలిపింది. రూ.5 లక్షల ఉచిత వైద్యం అందిస్తామని, పేదలకు మూడు కోట్ల ఇండ్లు కట్టించి ఇస్తామని, వికలాంగుల ప్రత్యేక అవసరాలకనుగుణంగా ఇండ్ల నిర్మాణం చేపడతామని, సీనియర్ సిటిజన్లతో పాటు ట్రాన్స్‌జెండర్లకూ ఆయుష్మాన్ భారత్ పథకాన్ని వర్తింపజేస్తామని, భవిష్యత్తులో పైపులైన్ ద్వారా ఇంటింటికీ గ్యాస్ అందిస్తామంది. సూర్య ఘర్ పథకం ద్వారా లబ్దిదారులు తమ ఇంట్లో తయారైన కరెంటును అమ్ముకోవచ్చని, ముద్ర పథకం కింద ఇచ్చే రుణాన్ని రూ.20 లక్షలు చేస్తామని, చిరు వ్యాపారులకు వడ్డీల బాధ తొలగిస్తామని పేర్కొన్నారు.

వచ్చే ఐదేండ్లలో 3 కోట్ల మంది మహిళలను లక్షాధికారులను చేస్తాం. పెద్ద సంఖ్యలో డెయిరీ సహకార సంఘాల సంఖ్య పెంపు, కూరగాయల సాగు, వాటి నిల్వ కోసం కొత్త క్లస్టర్లు, మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం, వ్యవసాయ రంగంలో డ్రోన్‌ల వినియోగం, భారత్‌ను గ్లోబల్ న్యూటిషన్ హబ్‌గా మారుస్తామని ప్రకటించారు. "శ్రీ అన్న రకం పండించడం ద్వారా రైతులకు ఎంతో మేలు కలుగుతుంది. సముద్ర నాచు, ముత్యాల సాగు దిశగా మత్స్యకారులను ప్రోత్సహిస్తాం. భారత్‌ను ఫుడ్ ప్రాసెసింగ్ హబ్‌గా మారుస్తాం. ఫుడ్ ప్రాసెసింగ్ వల్ల గ్రామాల ఆదాయం పెరుగుతుంది. నానో యూరియా వినియోగం మరింత పెంచుతాం" అని అన్నారు. భారత్‌ను ప్రపంచ పర్యాటక కేంద్రంగా మారుస్తాం. ఏజెన్సీల్లో పర్యాటకం ప్రోత్సహించి గిరిజనులకు మేలు చేస్తాం. 'సోషల్, డిజిటల్, ఫిజికల్ రంగాల్లో మౌలిక వసతులు పెంచుతాం. దేశంలో అనేక చోట్ల శాటిలైట్ పట్టణాలు నిర్మిస్తున్నాం. విమానయాన రంగాన్ని ప్రోత్సహించి లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నాం. త్వరలో వందే భారత్ స్లీపర్, వందే భారత్ మెట్రో రైళ్లు అందుబాటులోకి వస్తాయి. దేశం నలుమూలల బుల్లెట్ రైళ్లు తెస్తాం. దక్షిణ, ఉత్తర, తూర్పు వైపు కూడా బుల్లెట్ రైలు మార్గాలు వేస్తాం. భారత్‌ను గ్రీన్ ఎనర్జీ, ఫార్మా, ఎలక్ట్రానిక్, ఆటోమొబైల్, సెమీ కండక్టర్ హబ్‌గా మారుస్తాం" అని పేర్కొన్నారు. సంకల్ప్ పత్ర్‌లోని 14 అంశాలు.. 1. విశ్వబంధు2. సురక్షిత భారత్3. సమృద్ధ భారత్ 4. గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్5. ప్రపంచ స్థాయి మౌలిక వసతులు6. ఈజ్ ఆఫ్ లివింగ్7. సాంస్కృతిక వికాసం8. గుడ్ గవర్నెన్స్ 9. స్వస్థ భారత్ 10. అత్యుత్తమ శిక్షణ11. క్రీడా వికాసం12. సంతులిత అభివృద్ధి13. సాంకేతిక వికాసం14. సుస్థిర భారత్

# రాముడి పేర బీజేపీ ఓట్ల రాజకీయం

(మొదటి తరువాయి)

చేయని ఎంపీ సీట్లు, బీజేపీ, బీఆర్ఎస్‌ను ఎన్నికల్లో ఎదుర్కొనే అంశాలపై చర్చించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. గత ఎన్నికల్లో బీజేపీ పుల్వామా ఘటనను ఆధారం చేసుకుని అధికారంలోకి వచ్చినట్టు స్వయంగా ఆ పార్టీ నేతలు ప్రకటించారని గుర్తుచేశారు. ప్రస్తుత ఎన్నికల్లో రాముని పేరుతో ఓట్ల రాజకీయాలకు తెరలేపిందని, అయోధ్య రామాలయం నిర్మాణం పూర్తి కాకముందే బాలరాముని విగ్రహ ప్రతిష్ఠాపన చేశారని తెలిపారు. అక్కడ సౌకర్యాలు కల్పించకుండా మూడు కిలోమీటర్ల మేర ప్రజలను నడిపించి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. మోడీకి తాను చేసిన అభివృద్ధి గురించి చెప్పుకునే పరిస్థితి లేదని, అందుకే ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టేందుకు రాముడిని రాజకీయాల్లోకి లాగుతున్నారని అన్నారు. రాముడి పట్ల ప్రజలకు, కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి విభేదాలు లేవని, కానీ ప్రజలకు కావాల్సిన విద్యా, వైద్యానికి వాళ్లు చేసిన మేలు ఏందో చెప్పాలని అన్నారు. రైతు నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతాంగాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మతతత్వ రాజకీయాలను పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా దేశంలో ఐదు గ్యారంటీలు అమలు చేయడానికి కాంగ్రెస్



అధిష్టానం నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఎన్నికల నేపథ్యంలో తీసుకునే చర్యల గురించి సమగ్రంగా చర్చిస్తున్నామని తెలిపారు. సమావేశంలో కీలక నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# లౌకిక శక్తుల గెలుపే దేశానికి రక్ష

(మొదటి తరువాయి)

విస్తృత స్థాయి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని వెలికితీసి పేద ప్రజల అకౌంట్లో జమ చేస్తామన్న బీజేపీ వాగ్దానం అమలుచేయలేదని విమర్శించా రు. అలాగే, రూ.20 కోట్ల ఉద్యోగాలు, రైతుల పంటకు మద్దతు ధర తదితర హామీలను అమలుపరచకపోగా.. ప్రజలపై భారాలు మోపారని విమర్శించారు. వ్యవసాయాన్ని కార్పొరేటీకరణ చేయడం కోసం మూడు రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చారని, వాటికి వ్యతిరేకంగా ఏడాది పాటు రైతులు చేసిన పోరాటంలో సుమారు 750 మంది రైతులు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజించి బీజేపీ యాజమాన్యాలకు కొమ్ముకాసిందని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్య బద్ధంగా వివిధ రాష్ట్రాల్లో ఎన్నికైన ప్రాంతీయ పార్టీ ప్రభుత్వాలను విచ్ఛిన్నం చేసే విధంగా ప్రయత్నాలు చేసి ఆ రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి రావడానికి కుట్రలు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ పరిపాలనను ప్రశ్నించే ప్రతిపక్ష పార్టీల నాయకులపై ఈడీ, సీబీఐ, ఐటీ దాడులు చేయించి అక్రమంగా కేసులు బనాయించి జైల్లోకి నెట్టేస్తుందన్నారు. ప్రజాస్వామ్యానికి మూల స్తంభాలుగా ఉండాల్సిన లౌకికతత్వం, ఫెడరలిజంపై విపరీతంగా దాడులు చేస్తుందన్నారు. ఈసారి మళ్లీ అధికారం ఇస్తే భారత రాజ్యాంగాన్ని మార్చేస్తామని బహిరంగంగా ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. విద్య, వైద్యం, రైల్వేలు, నౌకాశ్రయాలు, విమానయానాలు, బ్యాంకింగ్ రంగం ఒక్కటేమిటి అన్ని రంగాలు.. ప్రయివేటుపరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వామపక్షాల పోరాటాల వల్ల రూపొందిన జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేలా మోడీ ప్రభుత్వం బడ్జెట్‌లో కోతలు విధిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి బీజేపీకి బుద్ధి చెప్పాలని, ప్రజలందరూ వామపక్ష, లౌకిక శక్తులను గెలిపించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రంగయ్య మాట్లాడుతూ.. కుల, మతాల పేరిట రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ మనువాదాన్ని తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నటువంటి బీజేపీని ఓడించి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని కోరారు. బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలను గ్రామగ్రామాన విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు, కొరబోయిన కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు నమిండ్ల స్వామి, అనంతగిరి రవి, పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకష్ణ, కందికొండ రాజు, ఎండీ ఫరిదా, రుద్రారపు లక్ష్మి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోడీ చుట్టూ భజనపరులు

(మొదటి తరువాయి)

**రాజస్థాన్‌లోని జలోర్‌లో జరిగిన బహిరంగ సభలో వ్యాఖ్యానించారు. రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్ కుమారుడు వైభవ్ గెహ్లోట్ కాంగ్రెస్ అభ్యర్థిగా జలోర్ నుంచి పోటీ చేస్తున్నారు. ఈ సంద ర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఆమె మాట్లాడుతూ "భారతదేశం లో జీ 20 సమ్మిట్ వంటి సంఘట నలు జరిగినప్పుడు మేము కూడా గర్వపడుతున్నాము. అయితే మరొక వాస్తవం ఏమిటంటే పేద ప్రజలు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం కారణంగా యువకులు బాధపడుతు న్నారు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అధికార బీజేపీ అవినీతికి వ్యతిరేకంగా పోరాడడం లేదని విమర్శిం చారు. "ఆ పార్టీ వాదనలు బూటకమైనవి. కేవలం ప్రతిపక్షాలను మాత్రం బద్నాం చేయాలనుకుంటోం ది" అని ప్రియాంక దుయ్యబట్టారు. ఏప్రిల్ 19 నుంచి ఏడు దశల్లో లోక్‌సభ ఎన్నికలు జరగనుండగా, జూన్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. జాలోర్‌కు ఏప్రిల్ 26న ఎన్నికలు జరగనున్నాయి.**

## భద్రకాళీ దేవస్థానంలో ఆరవ రోజు వసంత నవరాత్రులు

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి



చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో వసంత నవరాత్రులు ఆరవ రోజుకు చేరుకున్నాయి.ఆరవ రోజు ఆదివారం కార్యక్రమాలలో భాగంగా ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం జరుపబడిన పిమ్మట కల్పోక్త ప్రకారముగా నవరాత్ర ఉత్సవాంగ జపహెరీమార్చనాభిషేకములు నిర్వర్తించారు. అనంతరం అమ్మవారికి లక్ష సెంటు గులాబీ పుష్పాలతో లక్ష పుష్పార్చన జరిపారు. తదుపరి అమ్మవారికి విశేష భోగములతో మహా నివేదన సమర్పించి భక్తులకు ప్రసాద వితరణ జరిపారు. ఈ రోజు షష్ఠి, షష్ఠికి అధిదేవత స్కందుడు,ఆదివారం వారానికి అధిదేవత సూర్యుడు. సూర్యుని ద్వారా లోకానికి వెలుగును ప్రసాదించేది ఆ జగన్మాతయే. వేలాదిమంది భక్తులు అమ్మవారికి లక్షపుష్పార్చన జరుగుతున్నంతసేపు దర్శించి పులకించిపోయారు. ఈ రోజు లక్షపుష్పార్చనకు ఉభయదాతలుగా హైదరాబాదు వాస్తవ్యులు జె.వి.ఎస్ శ్రీధర్, జె.ఎస్. ఎల్ పావని దంపతులు కుమారి శ్రియ శ్రీ వ్యవహరించారు. ఈ రోజు ఆదివారం కావడంతో సుదూర ప్రాంతాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

ఎడిటర్ : దర్శం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

# ఘనంగా అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు





తరంగాలు//కారేపల్లి//

వేడుకలలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల సత్యం. అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ సోషలి స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో పలుచోట్ల మానసిక వికలాంగులకు పండ్లు పులిహోర, బియ్యం, వితరణ చేయడం జరిగింది జిల్లాలోని పెద్ద తండా కారేపల్లి పేరేపల్లి చెన్నూరు ఖమ్మంలోని పలుచోట్ల ఈ సంఘాల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల సత్యం మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకల సందర్భంగా పలుచోట్ల కార్యక్రమాలు నిర్వహించి రాబోయే రోజుల్లో బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ప్రతి ఒక్కరు కూడా అంబేద్కర్ ఆలోచన విధానంతో గ్రామ గ్రామాన ప్రచారం చేసి యువతకు స్ఫూర్తినిచ్చి భవిష్యత్ తరాలకు బాటలు వేయాలని రాజ్యాధికారం అంతిమ లక్ష్యంగా పనిచేయాలని యువతని కోరారు. బాబా సాహెబ్ ఆసియాలను కలలను నెరవేర్చే దిశగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని విద్యార్థులు ముఖ్యంగా లక్ష్యంతో ముందుకు సాగాలని వారు యువతకు పిలుపునిచ్చారు వారి వెంట జగన్ భరత్ నెహ్రూ వెంకన్న రాందాస్ శ్రీను నరసమ్మ రాములు వెంకటేశ్వర్లు మానసిక రోగులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





# రజకుల అభివృద్ధికి కృషి చేస్తా

## -ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి...



తరంగాలు ప్రతినిధి/హన్మకొండట

రజక సంఘం అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని, వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాని రాజేందర్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ సంక్షేమ సంఘం ధోబి గాట్ శివమడే లయ్య దేవాలయం, మచిలీ బజార్ (కాపువాడ ఘాట్ ), హన్మకొండ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా రజక సంఘం వారు రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్ ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ముందుగా శివమడే లయ్య దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రజక సంఘం నాయకులు నాయిని రాజేందర్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, వేముల శ్రీనివాస్, చీకటి శారద ఆనంద్, మాజీ కార్పొరేటర్ పుప్పాల ప్రభాకర్, సీనియర్ నాయకులూ చీకటి వీరస్వామి, డివిజన్ అద్యక్షుడు ఎస్. కుమార్ యాదవ్, చాకలి సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి నడక నేర్పిన దార్శనికుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

## -పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి





తరంగాలు ప్రతినిధి/తొర్రూరు

దేశానికి నడక నేర్పిన దార్శనికుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి అన్నారు. ఆదివారం తొర్రురు పట్టణ కేంద్రం, రాయపర్తి మండలం కేంద్రం తో పాటు మైలారం గ్రామంలో నిర్వహించిన అంబెడ్కర్ జయంతి వేడుకల్లో శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సి రెడ్డి పాల్గొని అంబేత్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు బలం ఇచ్చిన నాయకుడు, ప్రజలందరూ ఒక్కటే అని నమ్మే సమాజహితుడు మన అంబేద్కరుడు అని కొనియాడారు. ఆర్థిక వేత్త, న్యాయ కోవిదుడు, రాజనీతిజ్ఞుడు, అంటరానితనం వివక్షలపై అలుపెరగని పోరాటం చేసిన మహనీయులు, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని ఆశయ సాధనకై పునరంకితమవుదాం అని అన్నారు. ఆయన జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ, ఆయన ఇచ్చిన రాజ్యాంగాన్ని ఆచరిద్దాం దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల పార్టీ నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, మహిళ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి...

## -తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య.



తరంగాలు న్యూస్ తొర్రూర్..

భారత రాజ్యాంగ నిర్మాత, అణగారిన ప్రజల హక్కుల సాధనకై తన జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయసాధనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా సంగం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి సంఘం నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సారయ్య మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆర్థిక నిపుణుడు, దళితోద్ధారకుడు, మహా మేధావి బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తాను అంటరాని వారి నుండి అభిమానించే స్థాయికి ఎదిగాడని, అనగారిన వర్గాల ప్రజల కోసం, నిమ్న వర్గాల అభ్యున్నతి కోసం, నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజవృత్తిదారుల సంఘం తొర్రూర్ మండల అధ్యక్షులు నిమ్మలి సోమయ్య, జిల్లా నాయకులు ఓరుగంటి సైదులు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలు



తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బీ ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా యన్ హెచ్ ఆర్ ఎస్ డబల్యూ ఈ ఓ జాతీయ అధ్యక్షులు, ఫౌండర్ మహమ్మద్ మొయినొద్దీన్ ఆదేశానుసారం , జాతీయ ప్రధాన కార్యదర్శి కాసగాని వేణు గౌడ్ పర్యవేక్షణలో ,ఎస్ సి సెల్ అధ్యక్షులు, ఉమ్మడి వరంగల్ జిల్లా యన్ హెచ్ ఆర్ ఎస్ డబల్యూ ఈ ఓ ఇంచార్జ్ గనిపాక కుమార్ ఆధ్వర్యంలో హనుమకొండ అంబేద్కర్ సెంటర్ లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గనిపాక కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా.బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం గొప్ప విషయం అన్నారు. అంబేద్కర్ ఆశయాలను పాటిస్తూ, నవ భారతాన్ని నిర్మించే బాధ్యత నేటి యువత పై ఉందని అన్నారు. జాతీయ స్థాయిలో ఉన్న యన్ హెచ్ ఆర్ ఎస్ %ద%డబల్యూ ఈ ఓ సభ్యులు అందరూ ఈ వేడుకలు జరుపుకుంటూ ,అంబేద్కర్ ఆశయాలను ప్రజలకు వివరిస్తూ వారికి గల హక్కుల గురించి అవగాహన కల్పిస్తూ ప్రజలతో మమేకం అవుతున్న ఏకైక సంస్థ యన్ హెచ్ ఆర్ ఎస్%ద% డబల్యూ ఈ ఓ అని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ప్రెసిడెంట్ గోవర్ధన్, మల్యాల నరేందర్, జంగా.రఘువీర్ యాదవ్, సభ్యులు శ్యామ్ సుందర్, మేఘరాజ్, సుబ్రహ్మణ్యం, వంశీ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అచ్చ సుదర్శన్ కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు



తరంగాలు /నడికూడ:

నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న అచ్చ సుదర్శన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డును ఆన్లైన్ ద్వారా అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్లో ని అంతర్జాతీయ గుర్తింపు పొందిన స్వచ్ఛంద సంస్థ అయినటువంటి మనం ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తి ఈ అవార్డును అచ్చ సుదర్శన్ కు ఆదివారం రోజు అందజేశారు. అచ్చ సుదర్శన్ ప్రభుత్వఉపాధ్యాయులుగా 27 సంవత్సరాలుగా పనిచేస్తూ బడుగు ,బలహీన వర్గాలకు చెందిన పేద విద్యార్థులకు విద్య అందిస్తున్న సందర్భంగా అతని సేవలను గుర్తించినటువంటి మనం ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ చక్రవర్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని మరింత బాధ్యత నాపై పెరిగిందని అన్నారు. విషయం తెలిసిన పిఆర్టియు పి ఆర్ టి యు హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి ,ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి, పాఠశాల ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్ రెడ్డి, నిగ్గుల శ్రీదేవి అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మి, నందిపాటి సంధ్యా, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ కట్ల రమ, విద్యా వాలంటీర్లు పర్షవేని జ్యోతి, బాబురావు, ఐఆర్పి రమేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం..

## -రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు



తరంగాలు /నడికూడ:

ఆదివారం రోజున నడికూడ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కిషన్ రావు మాట్లాడుతు అంటరానితనంపై అంబేద్కర్ పూరించిన సమరశంఖం నేటికీ ఆగ్రహజ్వాలలు పెల్లుబుకుతూనే ఉంది, న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా వారి సేవలను స్మరించుకుందాం భవివ్యత్ తరాలకు వారు చేసిన కృషిని తెలియచేద్దాం అని వారి ఆశయాలను కొనసాగిద్దాం అని పిలుపునిచ్చారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం...

**-మాజీ ఎమ్మెల్యే,వరంగల్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్..**



**తరంగాలు ప్రతినిధి/వరంగల్**
రాజ్యాంగ నిర్మాత డా బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితోనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశాన్ని పాలిస్తున్నారని వరంగల్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ కొనియాడారు. ఆదివారం హంటర్ రోడ్డులోని వరంగల్ బీజేపీ పార్లమెంటరీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం హనుమకొండలోని అంబేద్కర్ సర్కిల్, వర్ధన్నపేట, రాయపర్తి మండలకేంద్రాల్లో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో అరూరి రమేష్ పాల్గొన్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మహనీయుల అడుగుజాడల్లో నేటి యువతరం నడవాల్సిన అవసరం ఉందని, అసమానతలు లేని స్వేచ్ఛ భారతం కోసం నిరంతరం శ్రమించి అణగారిన వర్గాలకు రాజ్యాధికారం అందించి, సమసమాజ స్థాపనకు బాటలు వేసిన ప్రపంచ మేధావి, మన రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బిఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నుండి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి..

**-అంబేద్కర్ ఆలోచన,స్ఫూర్తితో పార్లమెంట్ ఎలక్షన్ లో బిజెపి పార్టీని బొంద పెట్టాలి...**
**-ఎన్ ఎస్ యు ఐ జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్...**




**తరంగాలు ప్రతినిధి/జనగామ**
బిజెపి నుండి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ఎన్ ఎస్ యు ఐ జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్ అన్నారు. ఆదివారం ఎన్ ఎస్ యు ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగామ చౌరస్థలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్ ఎస్ యు ఐ జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అభి గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత అని,బడుగు, బలహీన,దళిత,మైనార్టీ వర్గాలకు హక్కులు కల్పించిన గొప్ప మహానుభావుడు అంబేద్కర్ అని అన్నారు.భారతదేశంలో కుల నిర్మూలన, కులంతర వివాహాలు జరగాలని చెప్పిన మొదటి వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు.భారతదేశంలో దశాబ్ద కాలం నుండి బిజెపి ప్రభుత్వము అంబేద్కర్ ఆలోచనలు,ఆశయాలకు, రాజ్యాంగానికి వ్యతిరేకంగా పనిచేస్తుందని తెలిపారు. దళిత,మైనార్టీ వర్గాలకు దేశంలో రక్షణ కరువైంది వీళ్ళ పైన దాడులకు,అత్యాచారాలకు పాల్పడుతుంది. ముఖ్యంగా బీజేపీ ప్రభుత్వము రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను ఎత్తివేయాలని కుట్ర పన్నుతుంది. ఒకే మతం,ఒకే భాష,ఒకే సంస్కృతి ఉండాలని లౌకిక రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుంది. కాబట్టి పార్లమెంటు ఎలక్షన్లో బిజెపి నిరంకుశ ప్రభుత్వాన్నికి వ్యతిరేకంగా పోరాడాలని తెలిపారు. అలానే ఇండియా కూటమికి విద్యార్థులు,యువకులు, మేధావులు మద్దతుగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు అరవింద్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు కార్తీక్, జనగామ మండల ఉపాధ్యక్షుడు ప్రేమ్, లింగాల గణపూర్ మండల అధ్యక్షుడు ధీరజ్, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే పెన్షనర్స్ కు అండగా ఉంటా ..

**-వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి..**




**తరంగాలు ప్రతినిధి/కాజీపేట**
కాజీపేట రైల్వే పెన్షనర్స్ అసోషియేషన్ సంఘఅధ్యక్షుడు సంగమయ్య ఆధ్వర్యంలో నూతన సంవత్సర పాకెట్ డైరి ని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రైల్వే పెన్షనర్స్ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రైల్వే విశ్రాంత ఉద్యోగులకు ఎప్పుడు అండగా ఉంటానని, వారి కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటానని, ఎల్లప్పుడూ మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. అనంతరం ఎన్ ఎస్ యు ఐ సి పెన్షనర్స్ ఆసోషియేషన్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రంలో కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, మాజీ కార్పొరేటర్ గుంటి కుమారస్వామి, జిల్లా అధికార ప్రతినిధి మొహమ్మద్ అంకుష్, డివిజన్ అధ్యక్షులు పాలడుగు ఆంజనేయులు, సయ్యద్ అజ్గర్, కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, పోతుల శ్రీమాన్, నాయకులూ ఇప్ప శ్రీకాంత్, సిరిల్ లారెన్స్, క్రాంతి భరత్, రైల్వే విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకై విద్యార్థులు ఉద్యమించాలి

**-భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత విద్యార్థులది**
**-ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్**




**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
ఆదివారం రోజు వరంగల్ జిల్లా కేంద్రంలోని అండర్ బ్రిడ్జి రైల్వే గేట్ ప్రాంతంలో ఉన్నటువంటి సంక్షేమ వసతి గృహం దగ్గర విద్యార్థులతో కలిసి భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా పూలమాలతో నివాళులర్పించడం జరిగింది అనంతరం ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశంలోని సామాజిక విభజనపై అసమానత్వంపై అస్పృశ్యత దుర్మార్గం పై జీవితాంతం పోరాడిన యోధుడు అని అన్నారు దేశంలోని అణగారిన జనుల గుండె చప్పుడు అయినా బాబాసాహెబ్ అంబేద్కర్ చిరస్మరణీయ నాయకుడు అని అన్నారు మహిళలను బానిసలుగా చూసిన విధానం నుంచి వారికే ఆస్తి హక్కును, విద్యను, సమానతను అందించింది రాజ్యాంగమే అని అన్నారు మత స్వేచ్ఛను కలిగించి అంటరానితనం అన్ని రకాల వివక్షతలను చట్ట విరుద్ధం చేయడం రాజ్యాంగం ద్వారా సాధ్యమైందని అన్నారు ప్రస్తుతం బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర పన్నుతున్నదని ఆర్ఎస్ఎస్, బిజెపి దాని మిత్రపక్షాలు రాజ్యాంగాన్ని సమూలంగా మార్చేస్తామని రద్దు చేస్తామని ప్రకటిస్తున్నారు ఇప్పటికీ మనకున్న హక్కులను రాజ్యాంగం ఇచ్చినవే రాజ్యాంగపు విలువలన్నీ ధ్వంసం చేస్తూ ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటుపరం చేసి సామాజిక న్యాయాన్ని రిజర్వేషన్లను లేకుండా చేసేస్తున్నారు ప్రజాస్వామ్యం ఫెడరలిజం పైన దాడి చేస్తున్నారు కాబట్టి ఇప్పటికైనా మేధావులు ఉద్యోగస్తులు విద్యార్థులు మేల్కొని అంబేద్కర్ జయంతి స్ఫూర్తితో రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్య విలువలను బిజెపి ప్రభుత్వం నుంచి రక్షించుకోవాల్సిన బాధ్యత మన విద్యార్థుల పైన ఉన్నదని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కమిటీ సభ్యుడు జిల్లా మహేష్ ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి కృష్ణ, నిఖిల్, వెంకటేష్, తరుణ్, అరవింద్, రాజశేఖర్, సురేష్, సాయికుమార్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**-లోక్ సభ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్. అభ్యర్థి గెలుపు ఖాయం..**
**-చల్లా ధర్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే..**




**తరంగాలు /పరకాల:**
ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆ పార్టీకి రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పడానికి సిద్ధంగా ఉన్నారని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం పరకాల పట్టణంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆ హామీల అమలులో విఫలమైంది. డిసెంబర్ తొమ్మిది తారీఖున రెండు లక్షల రుణమాఫీ చేస్తామని మాట తప్పింది కాంగ్రెస్. ప్రతి పంటకు 500 రూపాయల బోనస్ ఇస్తామని రైతులను మోసం చేయడమే కాకుండా రైతుబంధు డబ్బులు ఇంతవరకు జమచేయలేదు. మేము అధికారంలో ఉన్నప్పుడు పరకాల నియోజకవర్గంలో గృహలక్ష్మి పథకంలో సంబంధిత అధికారుల సమక్షంలో నిరుపేదలను గుర్తించి మూడు వేల డబుల్ బెడ్రూం ఇండ్లకు మంజూరు పత్రాలు అందచేశాము. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటె నిర్మాణ దశలో ఉన్న ఆ ఇండ్ల లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లలో అవకాశం కల్పించండి. ఇదే విషయంలో కోర్టును కూడా ఆశ్రయించడం జరిగింది. పదేండ్లు అధికారాన్ని, పదవులను అనుభవించి ఇప్పుడు పార్టీని వీడుతున్న వారి తీరు మోసం. అనైతికం. పార్టీలో కొనసాగుతూ పార్టీకి ద్రోహం చేసే కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్టీని వీడిన వారు వారి స్వార్థ ప్రయోజనాలను ఆశించి వీడుతున్నారని ప్రజలు గుర్తించారు. అబద్ధపు హామీలను నమ్మి ఓట్లేశామని ప్రజలు గుర్తించారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని నిర్ణయంతో ఉన్నారు. పదేండ్లలో బి.ఆర్ఎ.ఎస్ ప్రభుత్వ పాలనలో ఏనాడు కూడా తాగునీటి, సాగు నీటి సమస్యల్లేవు కానీ పట్టు మూడు నెలలు కాకముందే కరువు రావడం కాంగ్రెస్ పనితనం ఏంటో అర్థమవుతుంది. ఏది కాలం చేసిన కరువు కాదు,కాంగ్రెస్ తెచ్చిన కరువు. కాంగ్రెస్ పాలనలో మూడు నెలల్లోనే ప్రజల్లో ఆదరణ కరువైంది. పదేండ్లలో అభివృద్ధి చెందిన తెలంగాణను మళ్లీ కాంగ్రెస్ పాతాళానికి తీసుకెళ్తున్నది. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఏ మొహం పెట్టుకొని పార్లమెంటు ఎన్నికల్లో ఓట్లడగడానికి వెళ్తారో ప్రజలకు సమాధానం చెప్పాలి. తెలంగాణ ప్రజలు చైతన్యవంతులు. ఎంపీ ఎన్నికల్లో కాంగెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని ఆశిస్తున్నాము. అత్యధిక మెజారిటీతో బి.ఆర్.ఎస్.అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బి.ఆర్.ఎస్.నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# ఖబర్దార్ రాజ్యాంగ వ్యతిరేకుల్లారా

**-శనిగరపు రాజు బీఎస్పీ వరంగల్ పార్లమెంట్ ఇంఛార్జీ**



**తరంగాలు/ పరకాల:**
ఈరోజు పరకాల నియోజకవర్గ కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ శనిగరపు రాజు హాజరై సమావేశంలో మాట్లాడుతూ పరమ పూజ్య బోధిసత్వ భారతరత్న డా.బాబాసాహెబ్ అందించిన రాజ్యాంగం ఈరోజు ప్రమాదంలో ఉందన్నారు. అది దేశంలోని మేధావులు అలాగే కేంద్ర ప్రభుత్వంలో ఉన్న ఎంపీ అనంత్ కుమార్ హెగ్డే బిజెపికి 400 స్థానాలు వస్తే ఖచ్చితంగా భారత రాజ్యాంగాన్ని మారుస్తామని బహిరంగంగానే మాట్లాడుతున్నారు. ఈరోజు బహుజన జాతులు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు ఈ దేశంలో చదువుకుంటున్నారు, ఉద్యోగాలు చేస్తున్నారు, రాజకీయంగా ఎదుగుతున్నారు, ఓట్లు వేస్తున్నారు అంటే అది రాజ్యాంగం ఇచ్చినటువంటి హక్కుల వల్లనే సాధ్యమైందని అన్నారు. బిజెపి గనుక వచ్చే సాధారణ ఎన్నికల్లో అధికారంలోకి వస్తే ఖచ్చితంగా రాజ్యాంగాన్ని మారుస్తుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా రాజ్యాంగాన్ని మారుస్తానంటున్నటువంటి నాయకులకు రాజ్యాంగాన్ని గనక మారిస్తే దేశంలో ఉన్నటువంటి బహుజన జాతులన్నీ ఏకమై మనువాదులందరినీ కూడా తరిమి కొడతారని హెచ్చరించారు. ఈ బహుజన జాతుల రాజ్యాంగాన్ని కాపాడడానికి కట్టుబడి ఉన్న రాజ్యాంగమే ఎజెండాగా పనిచేస్తున్న బహుజన్ సమాజ్ పార్టీని రానున్న సాధారణ ఎన్నికల్లో గెలిపించి మాయావతి ని ప్రధానమంత్రిని చేసుకుంటేనే ఈ రాజ్యాంగం రక్షించబడుతుందని అన్నారు, లేదంటే మణిపూర్ మాదిరిగా, ఉత్తర్ ప్రదేశ్ లో అవలంబిస్తున్న నియంత పాలన లాగా దేశవ్యాప్తంగా అరాచకాలు బిజెపి ప్రభుత్వంలో జరుగుతాయని హెచ్చరించారు. కాబట్టి ప్రజలు ఇకనైనా ఆలోచించి బహుజన్ సమాజ్ పార్టీని అధికారంలోకి తెచ్చుకుని రాజ్యాంగాన్ని కాపాడుకుంటేనే అంబేద్కర్ కి నిజమైనటువంటి నివాళి అంబేద్కర్ ని గౌరవించుకున్నట్టు అని అన్నారు. కావున రానున్న ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం బీఎస్పీ ఏనుగు గుర్తు మీద ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పసుల వినయ్ అంబేద్కర్, జిల్లా ఉపాధ్యక్షుడు కాకి శరత్ చంద్ర, నియోజకవర్గ ఇన్చార్జి కర్రె రమేష్ పసుల బిక్షపతి, పెండెల దుర్గాప్రసాద్, జయంత్, చిన్ను, యెర్రోల్ల పవన్ తదితరులు పాల్గొన్నారు

ఎడిటర్ : రద్దం నాగరాజు | జాతీయ దిన పత్రిక | తరంగాలు | RNI . TELTEL / 2022 / 83463 | Tharangalu Daily News Paper | ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

# భువనగిరిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం





**తరంగాలు ప్రతినిధి/భువనగిరి**

ఎమ్మెల్సీ, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ ఆదేశాల మేరకు భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ఎన్ ఎస్ యు ఐ భువనగిరి పార్లమెంట్ జిల్లాల అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్, కందుకూరి అంబేద్కర్, మంగ ప్రవీణ్ ఆధ్వర్యంలో పార్లమెంట్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బల్మూరి వెంకట్ , చామల కిరణ్ కుమార్ రెడ్డి , కుంభం అనిల్ కుమార్ రెడ్డి , బీర్ల ఐలయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి పార్లేమెంట్ లో కాంగ్రేస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని బరోసానిచ్చారు. ఎన్ ఎస్ యు ఐ సైనికులు ఎవరు అధైర్య పడకుండా నాయకులు ఎవరు ఎలా ఉన్నా మేము మీకు అండగా ఉంటామని హామీ ఇవ్వడంతో పాటు మీరు చేసిన పనికి పడ్డ కష్టానికి తగిన ప్రతిఫలం అందేలా చూసే బాధ్యత మేము తీసుకుంటామని తెలిపారు. రాబోయే లోకల్ బాడీ ఎలక్షన్స్ లో మీకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. ఎన్ ఎస్ యు ఐ సైనికులు ప్రతి ఊరూ,మండలం,జిల్లా, పార్లమెంట్ స్థాయిలో ఉన్న ప్రతి నాయకులు సోషల్ మీడియా, మీకు తోచిన విధంగా పని చేసి పార్టీ నిలపెట్టిన కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకు పిల్లర్స్ లా ఉండాలని సూచించారు. ఎలక్షన్స్ టైం లో పార్టీ బలం తర్వాత మీరు అంత బలంగా చేస్తారని నమ్మకంతో ఉన్నామన్నారు. మీరు చేసిన ప్రతి పనీ పార్టీ ఎప్పుడు గమనిస్తూనే ఉంటది ఎవరు పని చేసి ప్రతిఫలం రాదు అని సంకోచించకండి అని, పని చేసిన వారికి ప్రాధాన్యం దక్కుతుందని తెలిపారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**-అంబేద్కర్ జయంతి సందర్భంగా బైక్ ర్యాలీ**







**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి భరతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.. తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం కరీమాబాద్ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ ప్రాంతంలో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ముందుగా మహనీయుల విగ్రహాలకు పూలమాలలు సమర్పించి ఆ తదనంతరం భారీ ఎత్తున కరీమాబాద్ ప్రాంతంలో అంబేద్కర్ సర్కిల్ నుండి హనుమకొండ అంబేద్కర్ స్టాచ్ యూ వద్ద చేరుకొని అక్కడ ఘనంగా నివాళులర్పించి తిరిగి మళ్ళీ మున్సిపాలిటీ దగ్గర నివాళులు అర్పించి ఆదివారం రోజు నగరంలో జ్ఞాన యాత్ర వివిధ ప్రజా సంఘాల నిర్వహించిన జ్ఞాన యాత్రలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమానికి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జక్కుల రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొమ్మల అంబేద్కర్ మరియు అంబేద్కర్ భవన్ కమిటీ అధ్యక్షులు నీలం మల్లేశం వార్డు పెద్దమనిషి కడారి కుమార్ ఒక రమాబాయి మహిళా మండలి అధ్యక్షురాలు తరాల రాజమణి రిటైర్డ్ టీచర్ గుడి పడి బిక్షపతి, ఆఫీసర్ నీల మల్లేశం,స్వామి, సారయ్య,ఐలయ్య,రాజు ప్రధాన కార్యదర్శి తరాల రవితేజ కోశాధికారి బొమ్మల రాంప్రసాద్ కుమార్ సురేష్ ఇంకా సుమారు 100 మంది యువకులు ఈ బైక్ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేసినారు.

# అంబెడ్కర్ 134వ జయంతి సందర్భంగా రక్త దాన శిబిరం

**తరంగాలు /సంగెం**

డా బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకొని సంగం మండల కేంద్రంలో యువ సంకల్ప సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో రక్త దానం శిబిరం ఏర్పాటు చెయ్యడం జరిగింది.... 20యూనిట్ల రక్తాన్ని సేకరించి ఎం జి ఏం హాస్పిటల్ కి అందించడం జరిగింది... నువ్విచ్చే రక్తం వేరొకరికి జీవితం ఒకరి దానం మరొకరికి ప్రాణం. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు బొమ్మల శంకర్, మండల పరమేష్, గాలి అన్వేష్, మేదరి భవాని, చింతల రాజు, ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు బొమ్మల శంకర్, మాట్లాడుతూ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్.. న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్త,రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంతకాలం పదిలంగా ఉంటుంది.అంటరానితనంపై ఆయన పూరించిన సమరశంఖం నేటికీ ఆగ్రహజ్వాలలు పెల్లుబుకుతూనే ఉంది. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడాయన. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటయ్యేందుకు అంబేద్కర్ బాట వేశారని, ఆయన రాసిన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారమే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిందని తెలిపారు. అంతేకాకుండా జీవితం సుదీర్ఘంగా ఉండేదానికంటే గొప్పగా ఉండటమే మేలంటూ అంబేద్కర్ చెప్పిన మాటను కూడా గుర్తు చేసుకోవాలని అన్నారు.భవిష్యత్ తరాల కోసం, బడుగు జీవుల రక్షణ కోసం అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పూర్తి స్థాయిలో అమలు జరిపేలా వ్యవస్థలు, ప్రభుత్వాలు పని చెయ్యాలన్నారు. వ్యవస్థలపై దాడులు జరుగుతుంటే మళ్లీ వాటిని రక్షించేది కూడా అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగెం మాజీ సర్పంచ్ గుండేటి బాబు, ఉప సర్పంచ్ శరత్, యార బాలకృష్ణ, పోడేటి ప్రశాంత్, నాగార్జున శర్మ, ప్రముఖ సైకాలజిస్ట్ బొజ్జ సురేశ్, చిర్ర రాజ్ కుమార్, తాటికొండ భరత్ 20మంది రక్త దాతలు మరియు ఎం జి ఏం హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...




# అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలి.

**తరంగాలు /డోర్నకల్**

భారతరత్న నవభారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని పలువురు దళిత నేతలు సూచించారు డోర్నకల్ మండల కేంద్రంలో అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను అత్యంతరంగా వైభవంగా నిర్వహించారు డోర్నకల్ సుభాష్ వీధి వీధి నుండి పట్టణ పురవీధుల్లో భారీ ర్యాలీని నిర్వహించారు అంబేద్కర్ నగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం నూతనంగా నిర్మించిన అంబేద్కర్ విజ్ఞాన భవన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో పిఆర్టియు మండల అధ్యక్షులు వెంపటి సీతారాములు మాట్లాడుతూ ఐక్యమత్యంతో ఉండి దళితులు హక్కులను సాధించుకొని అంబేద్కర్ ఆశయాన్ని సాధించాలని కోరారు ఎస్సీలలో ఐక్యత లేకపోవడం వలననే మనకు మనకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ఎస్సీలంతా ఐక్యమత్యంతో ఉండి హక్కులను సాధించుకోవాలని తెలిపారు బిఆర్ వీరస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయిని వెంకటేశ్వర్లు విద్యాసాగర్ కొప్పుల శంకర్ కందుల మధు విక్రమ్ బాబు జంగం శేఖర్ బుట్టి విజయ్ కుమార్ నాయిని జగన్ కొత్తపల్లి నర్సింగ్ మాతంగి అనిల్ మాట్ల రాజేష్ గ్యార పాల్గాన్ కాల సుమర్చన్ జైన లాయర్ రమేష్ దాసరి మల్లేశం తదితరులు పాల్గొన్నారు




# ఉచిత మెడికల్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలి

**-ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి...**



**తరంగాలు ప్రతినిధి/హన్మకొండ**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అసోషియేషన్ ఏనుగుల గడ్డ , హన్మకొండ ఆధ్వర్యంలో కీ .శే. గరిగే నీలమ్మ-శ్రీహరి ల జ్ఞాపకార్థం కూతురు అరుణ బాయి,మనువడు డాక్టర్ నవీన్ కొరవి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ఉచిత మెడికల్ క్యాంప్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హాజరై ఉచిత మెడికల్ క్యాంప్ ను ప్రారంభించారు. అనంతరం నాయన రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ నవీన్ కొరవి ఉచిత మెడికల్ క్యాంప్ ను ఏర్పాటు చేయడం చాల సంతోషమని, ఏనుగుల గడ్డ, గుడిబండల్, ఇందిరానగర్ మరియు రాయపూర ప్రజలు ఉచిత మెడికల్ క్యాంప్ ను సదివినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్ చీకటి శారద ఆనంద్, 10 వ డివిజన్ కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, 5వ డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, మానస రాంప్రసాద్,మ 8 వ డివిజన్ కార్పొరేటర్ బైరి లక్ష్మి కుమారి సాంబయ్య , డివిజన్ అద్యక్షుడు మొహమ్మద్ జాఫర్, అంబేద్కర్ భవన్ యూత్ అధ్యక్షుడు సురాసి ఓంప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో డా.బి. ర్ అంబేద్కర్ 134 జన్మదిన జయంతి వేడుకలు



**తరంగాలు/ నడికుడబీ**

మండల ప్రజా పరిషత్ కార్యాలయం నడికుడ లో ఘనంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.బి. ర్ అంబేద్కర్ 134 జన్మదిన జయంతి వేడుకలు ఈ సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి నమస్కరించి అట్టడుగు జీవితం నుండి అత్యున్నత స్థాయిలో వచ్చి అన్ని వర్గాల ప్రజలకొరకు భారత రాజ్యాంగం రచించిన గొప్ప ప్రపంచ మేధావి అని మాట్లడినారు. లండన్ యూనివర్సిటీలో కూడా ఉన్నత చదువులు చదివారు అని ఓటు హక్కు కొరకు తను కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది చిట్లా రాజేంద్రప్రసాద్, గోవిందు నవీన్ కుమార్, దళితరత్న అవార్డు గ్రహీత నీరటి రాములు, పోగుల దర్శన్, గ్రామ కార్యదర్శి మందపెల్లి సందీప్,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దళితమహానాడు ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ 133వ జయంతి.



**తరంగాలు //భద్రాచలం టౌన్ //**

సరోజినీ ఆశ్రమం లో అన్నదానం హాజరైన భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా మాల మహానాడు అంబేద్కర్ యువజన సంఘం, టి ఎస్ ఎస్ ఏ, దళిత మహానాడు దళిత ప్రజా సంఘల ఆధ్వర్యంలో అంబేద్కర్ కి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మానవసేవ వాలంటరీ ఆర్గనైజేషన్ సరోజిని అనాధ వృద్ధుల మరియు వికలాంగుల ఆశ్రమం లో సుమారు 150 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దళిత ప్రజా సంఘం అధ్యక్షులు అల్లాడి జయరాజు దళిత మహానాడుజిల్లా అధ్యక్షులు పుట్టి రవి స్థానిక ఎమ్మెల్యే వెంకట్రావు సిపిఎం పార్టీ పార్టీ బాలనర్సారెడ్డి పల్లంటి రాజేశ్వరరావు, కృష్ణార్జునరావు, పూజారి కొండ, దేగల వంశీ ,ఎంపీటీసీ జడ్పిటిసి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు

## కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామి గోశాల ప్రారంభించిన పాల చంద్రకళ శ్రీనివాస్



**తరంగాలు /సంగెం**

వరంగల్ జిల్లా.గీసుకొండ మండలం కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ జాతర ఆవరణములో భక్తుడు పాల నరేష్ మెగా దంపతుల పుత్రుడు శ్రీమాన్ ఆనంద్ పుట్టిన రోజు సందర్భంగా గోశాలను పూజారి సొంత స్థలములో రెండు లక్షల రూపాయలతో నిర్మించడం జరిగింది. ఇట్టి గోశాలను గోమాతను ఈరోజు వేదమంత్రాలతో పూజించి గోషాలను నిర్మాణ దాత పాల నరేష్ తల్లిదండ్రులు పాల చంద్రకళ శ్రీనివాసు దంపతులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయిలి. రమాదేవి ప్రభాకర్ దంపతులు వీరాటి. స్వర్ణ రవీందర్ రెడ్డి దంపతులు వీరాటి. లింగారెడ్డి అంకతి. నాగేశ్వరరావు రాజగోపురం నిర్మాణ అధ్యక్షులు వెంకటగిరి, పాలడుగుల నాగరాజు పూజారులు శ్రీనివాసాచారి రామాచారి ఫణిందర్ విష్ణు సత్యనారాయణ గుండా రవీందర్ పోకల సంపత్ కుమార్ నార్ల బాలరాజు ప్రణీత్ నవనీత్ సాయి రిత్విక్ రిత్రాజు తదితరులు పాల్గొన్నారు అనంతరం కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని కుటుంబ సమేతంగా అందరూ దర్శనం చేసుకోవడం జరిగింది కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో గోశాలను రాజగోపురం ను నిర్మానించిన వారికి స్థానిక నాయకులు వీరాటి. రవీందర్ రెడ్డి సాయిలి. ప్రభాకర్ దంపతులు ధన్యవాదములు తెలిపి సన్మానించారు

## ఘనంగా అంబేద్కర్ 133వ జయంతి.





**తరంగాలు //హైదరాబాద్ సిటీ //**

భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఈరోజు ముసారాంబాగ్ చౌరస్తా హైదరాబాదులో తెలంగాణ సోషల్ స్టూడెంట్ అసోసియేషన్, ఏవైఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టైగర్ ఆర్.కృష్ణ.మహేష్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం కృష్ణన్న మాట్లాడుతూ అంబేద్కర్ సేవలను కొనియాడుతూ అంబేద్కర్ గారు మనకు ఇచ్చిన ఫలాలను గురించి అద్భుతంగా మాట్లాడటం తో పాటు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క జీవన విధానం చేసిన సేవలు గురించి కృష్ణన్న తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ సోషల్ స్టూడెంట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కూరేల మహేష్ రాష్ట్ర నాయకత్వం మరియు గ్రేటర్ హైదరాబాద్ నాయకత్వం పాల్గొని పెద్ద ఎత్తున విజయవంతం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు యనమల ప్రవీణ్ కుమార్ శివ మహేష్ ప్రసాద్ యశ్వంత్ సతీష్ మమత మానస లావణ్య సరిత తదితరులు పాల్గొన్నారు,

## బడుగుల ఆశాజ్యోతి అంబేద్కర్

**-తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**-కల్లూరులోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు**

**తరంగాల/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా**



కల్లూరు: బడుగుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కల్లూరు మండలం అంబేద్కర్ నగర్ లోని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ దేశం గర్వించేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. దేశవ్యాప్తంగా అనేక సంక్షేమ పథకాలు పేదల దరిచేరుతున్నాయంటే దానికి అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే ముఖ్య కారణామన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కల్లూరు పట్టణ కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి , మట్టా దయానంద్, డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ బాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# కడియం కావ్య ను భారీ మెజార్టీ తో గెలిపించుకోవాలి.

**-త్యాగాల కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం.**

**-బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన కాంగ్రెస్ ప్రభుత్వం.**

**-బీఆర్ఎస్, బిజెపి ల ను బొందపెట్టడమే ధ్యేయం.**

**-పరకాల శాసన సభ్యుడు వరంగల్ పార్లమెంట్ ఇన్చార్జి రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు.**





**తరంగాలు /పరకాల:**

పరకాల పట్టణంలోని లలితా కన్వెన్షన్ హాల్ లో ఆదివారం, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అధ్యక్షతన వరంగల్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ స్థాయి బూత్ కమిటీ సభ్యులతో సమావేశము నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్వినీ రెడ్డి, కూడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్ రామ్ రెడ్డి, ఏ ఐ సి సి ఓ బి సీ మోర్చ అధ్యక్షుడు కత్తి వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్యే మొల్గూరి బిక్షపతి, టీ పీ సీసీ ప్రధాన కార్యదర్శి భీమగాని సౌజన్య వరంగల్ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి బూత్ కమిటీ సభ్యుడు సైనికుడిగా పని చేయాలని కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు గౌరవం ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీల, పంచ్ న్యాయ్ హామీలను ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేసి బీ ఆర్ ఎస్, బీ జె పీ ల ను బొందపెట్టడమే ధ్యేయంగా ఆ పార్టీలకు డిపాజిట్ రాకుండా చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలను పిలుపునిచ్చారు. పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారం కార్యకర్తల కృషితో తాను ఎమ్మెల్యే గా గెలిచానని ఎన్నో కష్టాలను భరించి కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొని రావడానికి గత10 సంవత్సరాలుగా పార్టీ జెండా మోసిన ప్రతీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని పార్టీకి కార్యకర్తలే పునాదులని కార్యకర్తలను విస్మరిస్తే నాయకులే కాదని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రజలకు దగ్గరగా ఉండి పని చేయాలని సూచించారు. ఎన్నికల్లో కార్యకర్త పనితీరును బట్టే భవిష్యత్‌లో ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు నా అండ ఉంటుందని అన్నారు .అభివృద్ధి చేయాలంటే పార్లమెంట్ లో కాంగ్రెస్ అభ్యర్థి గెలువాలని వారి ద్వారా కేంద్రం నుండి నిధులు వస్తాయని అన్నారు. త్యాగాల కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం అని రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రి చెయ్యడమే మన లక్ష్యం మని మోడీ కి కార్పొరేట్ కంపెనీల మీద ఉన్న ప్రేమ దేశ ప్రజల మీద లేదనీ, దేశం కోసం ప్రాణాలను పణంగా పెట్టిన కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ గాంధీని ప్రధానిగా చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ అంటే సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించే పార్టీ అని, గతంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, భూ పంపిణీ, ఉపాదిహామీ తదితర అనేక ఫలాలను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని చెప్పారు. గ్రామాలు, మండలాలు, బూతుల వారీగా కార్యకర్తలంతా కలిసి సమీక్ష చేసుకోవాలన్నారు. ఏండ్ల నుంచి ఎన్నో ఒడుదొడుకులను ఓర్చుకొని పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ప్రజలతో మంచి సంబంధాలు కలిగి ఉన్న ఇతర పార్టీల వారిని స్థానిక కార్యకర్తల సూచన మేరకే పార్టీలో చేర్చుకుంటామన్నారు. కొత్త, పాత అనే విభేదాలను పక్కన పెట్టాలని సూచించారు. పార్లమెంట్ స్థానం గెలుపుకోసం కార్యకర్తలు పనిచేయాలని. పార్టీకి సేవలు చేసిన కార్యకర్తకు పార్టీలో తగిన గుర్తింపు గౌరవం ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు. రైతుల సంక్షేమాన్ని మరిచిన పార్టీ బీ జె పీ అని రైతుల సంక్షేమాన్ని మరిచి కార్పొరేట్ సంస్థల కోసం పనిచేస్తున్న పార్టీ అని కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు రైతులకు రుణమాఫీ చేసి పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ పార్టీ ప్రకటించిన పథకాలు ప్రజలకు అందుతున్నది శూన్యమని అన్నారు. ఈ సమావేశంలో పరకాల నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మండల పట్టణ, డివిజన్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మండల, పట్టణ పార్టీ కార్యవర్గం, జడ్పీటీసీలు ఎంపీపీలు, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు ఎంపీ టీసీ మాజీ సర్పంచులు, పిఎసిఎస్ చైర్మన్లు, గ్రామ, బూత్ కమిటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు మరియు ఎన్ ఎస్ సి ఐ, యువత, మహిళ, మైనార్టీ, ఎస్సీ వివిధ డిపార్ట్మెంట్ల అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**-అంబరాన్నంటిన అంబేద్కర్ జయంతి వేడుకలు**

**-ఊరూరా మారుమ్రోగిన అంబేద్కర్ నామస్మరణం**







**తరంగాలు ప్రతినిధి/వరంగల్**

భారత రాజ్యాంగ నిర్మాత, విశ్వవిజ్ఞాని న్యాయ శాస్త్ర నిపుణుడు, ఆర్థికవేత్త యావత్ జగతికి దిక్సూచి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి ఉత్సవాలను ఆదివారం వివిధ శాఖల అధికారులు, ప్రజాసంఘాల నాయకులు వేర్వేరు గా జిల్లా వ్యాప్తంగా ఊరూరా మహనీయుని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వరంగల్ మహానగరంలోని కాశిబుగ్గలో అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య పూలమాలవేసి నివాళులర్పించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయంలో డిఆర్డిఓ కౌసల్యాదేవి, డిపిఎం లు మునిగాల దయాకర్ సరిత భవాని లతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అలాగే వర్ధన్నపేట మండలంలోని వివిధ గ్రామాల్లో ఉద్యోగ సంఘాలు ప్రజా సంఘాల నాయకులు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు వివిధ ర్యాలీలు ప్రదర్శనలు నడుమ డీజే పాటలతో అంబేద్కర్ నామస్మరణం ఊరు రా పురవీధుల్లో మారుమ్రోగింది. వర్ధన్నపేట ఇల్లంద గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. నల్లబెల్లిలో ఉద్యోగ సంఘాల నాయకులు గోలి కొమరయ్య ఆధ్వర్యంలో వివిధ పార్టీల, ప్రజా సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు చిన్నారులకు పండ్లను పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు గోలి కొమురయ్య ,అజీజ్ పాషా, తాటికాయల ఆనందం, దళిత రత్న అవార్డు గ్రహీత బిర్రు సామెల్, సుధాకర్ వివో ఏ బిర్రు దయాకర్, బొందయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు దిలీప్ రాజు, గోపాల్ ,శ్రీకాంత్ ,యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు వర్గాల ఆశాజ్యోతి బాబా సాహెబ్ అంబేద్కర్

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా.**

**తరంగాలు //భద్రాద్రి //**



అంటరాని తనం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురైన అవమానాలకు ఆయధంగా మలచుకుని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అయ్యారని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి సమావేశ మందిరంలో నిర్వహించిన వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి, అబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ ఒక్క రోజే కాదని ప్రతి రోజు ఆ మహనీయుని తలచుకోవాలని చెప్పారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో మనందరం నడవాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. సమాజంలో ఎవరికి ఎవరు తక్కువ కాదని సమతావాదాన్ని చాటి చెప్పిన మహా మేధావి అంబేద్కర్ అని చెప్పారు. ప్రజలు స్వేచ్ఛగా జీవించడానికి కావాల్సిన అన్ని హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచారని చెప్పారు. అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వారు కాదని, అందరి వాడని చెప్పారు. సమాజిక ఆర్థిక రంగాలకు ఎన్నో సేవలు అందించారని, ఆర్బిఐ ఏర్పాటుకు మూలకారకులు అంబేద్కర్ అని చెప్పారు. అంబేద్కర్ జయంతి మనందరికి పెద్ద పండుగ అని చెప్పారు. మహనీయుల సిద్దాంతాలు నేటి తరాల వారు తెలుసుకోవాలని తెలిపారు. మనందరి అరాధ్యదైవం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని చెప్పారు. మానవాళికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు అని కొనియాడారు. మానవాళి జీవన మనుగడ ముందుకు సాగేందుకు ఆయన జీవితం ఆదర్శమని చెప్పారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆధునిక ప్రపంచానికి మార్గ నిర్దేశం చేశారని చెప్పారు. బహుముఖ ప్రజ్ఞాశాలి అని, అన్ని రంగాలకు ఆరాధ్యుడని చెప్పారు. సామాజిక రుగ్మతలను అనుభవించి భావితరాల భవిష్యత్తుకు రుగ్మతలు అడ్డుకారాదని హక్కులు కల్పించారని చెప్పారు. చదువే మార్పుకు మూలమని, ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకోవాలని చెప్పారు. చదువు మనిషికి మూడో నేత్రమని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డిఆర్ఓ రవీంద్రనాథ్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి అనసూర్య, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిరా, మైనార్టీ వెల్ఫేర్ శాఖ అధికారి సంజీవరావు, జిల్లా పరిపాలన అధికారి గన్యా మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జాతీయ దిన పత్రిక తరంగాలు Tharangalu Daily News Paper

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## -ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**తరంగాలుఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కారించుకొని ఖమ్మం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పాత పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. బడుగు వర్గాల అభ్యున్నతి కోసం, జాతి నిర్మాణం కోసం అంబేద్కర్ చేసిన సేవలు అనితర సాధ్యమని అన్నారు. భారత రాజ్యాంగం పునాదులపైనే ప్రజాస్వామ్య దేశంగా మనం నిలబడడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ ఐలు కామరాజు, శ్రీశైలం, సురేష్, స్పెషల్ బ్రాంచ్ సిఐలు సతీష్, హనూక్ పాల్గొన్నారు.



# డా .బి. ర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**తరంగాలు/ పరకాలబీ**

పరకాల పట్టణం మాదారం కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు నాగెల్లి సంతోష్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.బి. ర్ అంబేద్కర్ 134 జన్మదిన జయంతి వేడుకల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నమస్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన అధ్యక్షుడు మాట్లాడుతూ అట్టడుగు జీవితం నుండి అత్యున్నత స్థాయిలో వచ్చి అన్ని వర్గాల ప్రజల కొరకు భారత రాజ్యాంగం రచించిన గొప్ప ప్రపంచ మేధావి లండన్ యూనివర్సిటీలో కూడ ఉన్నత చదువులు చదివారు ఓటు హక్కు కొరకు తను కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు బొమ్మ కంటి రాజకుమార్, యూత్ ప్రధాన కార్యదర్శి బొట్ల గణేష్, కోశాధికారి బుస్స శివశంకర్, మాజీ యూత్ అధ్యక్షుడు సావటి రాజేష్, మాదారం డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ పసుల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బుస్స చిన్న భద్రయ్య, కోశాధికారి జిల్లెల్ల రజనీకాంత్, పరకాల పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, 10 వ వార్డు కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్, కౌన్సిలర్ మార్క రఘుపతి, మంద నాగరాజ్, బొచ్చు జెమిని, బొబ్బిలి, కాంగ్రెస్ లీడర్ పసుల అన్న స్వామి, మాదారం గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## - ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్...

**తరంగాలు /భద్రాద్రి :**

జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.భారత రాజ్యాంగ నిర్మాత,దళిత హక్కులకు మార్గదర్శకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ మాట్లాడుతూ డా.భీంరావ్ రాంజీ అంబేద్కర్ ,ఒక ప్రముఖ భారతీయ న్యాయవాది,ఆర్థిక శాస్త్రవేత్త,రాజకీయ నేత, సంఘసంస్కర్త అని,అంటరానితనం,కుల నిర్మూలన కోసం ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు.స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి,రాజ్యాంగ శిల్పి అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి,అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగాన్ని



రచించి మన దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడని కొనియాడారు.అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా యువత నడుం బిగించి ఆయనను ఆదర్శంగా,స్ఫూర్తిగా తీసుకోని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, సీఐలు వెంకటేశ్వర్లు,రమేష్,కరుణాకర్ మరియు ఆర్ఐలు రవి,నరసింహారావు,సుధాకర్,కృష్ణారావు, నాగేశ్వరరావు మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ కోసం వెంటనే దరఖాస్తు చేయండి

## -ఖమ్మం బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

ప్రతి ఓటూ విలువైనదేనని, బాధ్యతాయుత పౌరులు అందరూ పవిత్రమైన ఓటుహక్కు వినియోగించుకోవాలని ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు అన్నారు. పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు సమర్పించే గడువు ముగియనున్న నేపథ్యంలో ఆదివారం ఖమ్మం లోని శ్రీ శ్రీ సర్కిల్ లోని తన క్యాంపు కార్యాలయంలో అయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల విధులకు ఎంపికైన ప్రభుత్వోద్యోగులకు సంబంధిత అధికారులు ఎలెక్షన్ డ్యూటీ సర్టిఫికెట్ (ఈ డీ సీ) లేదా పోస్టల్ బ్యాలెట్ కు ఏర్పాట్లు చేస్తారు. పోస్టల్ బ్యాలెట్ కావాలనుకునే అర్హులైన ఇతరులు అశ్రద్ధ చేయకుండా తగు అధికారిక ప్రక్రియను పూర్తి చేసి ఆ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. వయో వృద్ధులు (85 సంవత్సరాలు పైబడిన), అంగవికలుర (40 శాతం పైన) ల కోసం ఎన్నికల సంఘం ఈ మధ్యనే హెూం ఓటింగ్ సౌకర్యం కల్పించిందని వినోద్ రావు గుర్తుచేశారు. "మనమేమి ఓటువేస్తామని ఉదాసీనంగా వ్యవహరించడం గానీ, మనం ఓటు వేయకపోతే కొంపలేమి మునిగిపోవని అనుకోవడం గానీ చేయవద్దు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే ఓటు హక్కు వినియోగాన్ని పరమ పవిత్రమైన కార్యంగా అందరూ భావించాలి. ఏదైనా కారణాల వల్ల ఓట్లు వేయలేనివారికి బీజేపీ కార్యకర్తలు, విద్యావంతులు సహకరించి పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేయాలి," అని అయన ఒక ప్రకటనలో తెలిపారు.భారత దేశ రక్షణకు పూచీగా నిలిచి, దేశాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న ధీరోద్ధాత్త నాయకుడు మోడీ ని మూడో సారి ప్రధానిగా చేసేందుకు ప్రతి ఓటూ ముఖ్యమేనని అన్నారు.

# అండగా ఉంటా,గెలిపించండి

-ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది

-దేశం లో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత కేసీఆర్

-ప్రజల్ని చైతన్య పర్చి, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**

మధిర పట్టణ, మండల బీ.ఆర్.యస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఎంపీ అభ్యర్ది నామ నాగేశ్వరరావు పాల్గొన్నారు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎంఎల్సీ తాతా మధు, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు , కొండబాల కోటేశ్వరరావు,గ్యారంటీల పేరు తో ప్రజల్ని మోసం చేసిన కాంగ్రెస్ ను ఎండగట్టి, బీఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త పైనా ఉందని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం రాత్రి మధిర లో నామ నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ నిర్వహించిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో నామ మాట్లాడారు. తెలంగాణ ప్రయోజనాల కోసం బీఆర్ ఎస్ అభ్యర్థుల గెలిపించుకోవాలన్నారు.ఏనాడు పార్లమెంట్ లో తెలంగాణ



ప్రయోజనాలు గురించి మాట్లాడని ఆ రెండు పార్టీలకు తగిన గుణపాఠం నేర్పాలన్నారు. రైతు కష్టాలు దగ్గరగా చూశానని, ఎప్పుడొచ్చినా మీ కోసం నా ఇంటి తలుపులు తెరిచే ఉంటాయని, అందరికీ అందుబాటులో ఉంటానని, మంచి మెజార్టీతో గెలిపించి, కేసీఆర్ రుణం తీర్చుకొని, మద్దతుగా నిలవాలన్నారు..బూత్ స్థాయిలో ప్రణాళికతో పని చేసి, మెజార్టీ సాధించాలన్నారు. చేసిన అభివృద్ధి ని వివరించి,కాంగ్రెస్ మోసంపై ప్రజల్ని చైతన్య పర్చాలన్నారు. మంచి మెజార్టీతో గెలిపిస్తే తెలంగాణ గొంతుకనై పార్లమెంట్ లో జిల్లా వాణిని వినిపిస్తామని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.ఈ సందర్భంగా నామను , వద్దిరాజు రవిచంద్ర ను వ్యాపార ప్రముఖులు శాలువా తో సన్మానించారు. అలాగే ఆర్య వైశ్య సంఘం నూతన కార్యవర్గాన్ని ఈ సందర్భంగా నామ అభినందించి, శాలువా తో సత్కరించారు. మండల పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పార్టీ జిల్లా అధ్యక్షులు , ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ , మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు , తాళ్లూరి జీవన్, మున్సిపల్ చైర్మన్ మొండితోక లత, పట్టణ పార్టీ అధ్యక్షులు కనుమూరి వెంకటేశ్వరరావు, మొండితోక జయకర్, బిక్కి ప్రసాద్, అరిగే శ్రీనివాసరావు, బి. భాస్కర్ రెడ్డి, శీలం విద్యాలత, వెంకటరెడ్డి, చిత్తారు నాగేశ్వరరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, అప్పారావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, కూన నరేంద్రరెడ్డి, చావా వేణు, మాధవి, రజనీ, ఇక్బాల్ తదితర కౌన్సిలర్లు, పట్టణ, మండల నాయకులు , మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో సహకరించండి

## -వాకర్లను కలిసి ఎన్నికల ప్రచారం చేసిన నామ

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**



బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు ఆదివారం ఉదయం ఖమ్మం వెలుగుమట్ల తెలంగాణ పార్క్ ను సందర్శించి, వాకర్లను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన అమరనేని రామకృష్ణ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో తనకు సహకరించి మంచి మెజార్టీతో గెలిపించాలని అందరినీ కోరారు .ఈ కార్యక్రమంలో మేయర్ నీరజ, చిరుమామిళ్ల నాగేశ్వరావు, యలమద్ది రామకృష్ణ, చుంచు గోపి , కుప్పెర్ల వాసు ,డాక్టర్ కన్నెగంటి శివరామకృష్ణ, డాక్టర్ అజయ్ కుమార్ ,చార్టెడ్ అకౌంటెంట్ ప్రసాద్ , డాక్టర్ కుతుంబాక శ్రీరామ్ , తాళ్లూరి జీవన్, చిత్తారు సింహాద్రి యాదవ్, సరిపుడి సతీష్, గట్ల శ్రీను , ఐనాల సుధాకర్, వైకుంఠం శీను ,ఓట్ల మురళి , హవేలి రాము , మేడ నాగేశ్వర రావు, అశోక్ ,నంబూరి ప్రసాద్ ,వాకర్స్ అసోసియేషన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.వాకర్ అసోసియే షన్ ప్రతినిధులు తదితరులతో పాటు నామ సేవా సమితి నుంచి రాజేష్, చీకటి రాంబాబు,కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి

## - అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన

**తరంగాలు /నర్సింహులపేట**




నర్సింహులపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద అంబేద్కర్ పూలమాలవేసి నివాళులర్పించిన డిప్యూటీ తాసిల్దార్ గద్దల సంజీవయ్య ఈ సందర్భంగా సంజీవయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,భారతరత్న గ్రహిత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి అట్టడుగు వర్గంలో జన్మించి ఎన్ని అవాంతరాలు ఎదురొచ్చినా ఉన్నత చదువులు చదివిన గొప్ప వ్యక్తి ఆంబేద్కర్ అని అన్నారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తన శేష జీవితాన్ని దళిత సమాజం పునరుద్ధరణకు అంకితం చేశారని కొనియాడారు. అంటరాని తనాన్ని రూపుమాపడానికి ఆయన చేసిన కృషి ఎనలేదని అన్నారు. కులవ్యవస్థ నిర్మూలణకు తన గ్రంథాలతో ఎంతో ప్రచారం చేసి ప్రజలను చైతన్యవంతులను చేశారని అన్నారు. ఆధునిక భారత దేశంలో రాజకీయ విప్లవం కోసమే కాకుండా సామాజిక విప్లవం కోసం పోరాటం చేసిన గొప్ప దూరదృష్టి కలిగిన యోధుడని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సైదులు, సీనియర్ అసిస్టెంట్ రమేష్, అటెండర్ సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

## -ఎటూనాగారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎండి అఫ్జల్ పాషా...

**తరంగాలు ప్రతినిధి/ఎటూనాగారం:**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అణగారిన వర్గాల ఆశాజ్యోతి అని ఎటూనాగారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎండి అఫ్జల్ పాషా అన్నారు. ఆదివారం ఎటునాగారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎండి అఫ్జల్ పాషా ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అఫ్జల్ పాషా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు అంబేద్కర్ అని, నవభారత వికాసానికి బాటలు వేసిన మహెూన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని, ఆయన అడుగుజాడల్లో నడిచి నప్పుడే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు .దేశానికి అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివని స్పష్టం చేశారు.

# కబఢ్డీ' షురూ

-అంతర్ జిల్లాల స్థాయిలో పోటీల నిర్వహణ

-కబడ్డీ కూతతో పోటీలను ప్రారంభించిన దయాకర్ రెడ్డి

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :కూసుమంచి :**



శ్రీరామనవమికి మూడురోజుల ముందే పాలేరు నియోజకవర్గంలో ఆహ్లాద వాతావరణం నెలకొంది. కూసుమంచి మండలం జీళ్లచెర్వుకు చెందిన పొంగులేటి యువసేన కమిటీ ఆధ్వర్యంలో అంతర్ జిల్లాల స్థాయి కబడ్డీ పోటీల నిర్వహణకు శ్రీకారం చుట్టారు. ఆదివారం నుంచి మూడు రోజుల పాటు జరగనున్న ఈ పోటీలను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి కబడ్డీ కూత కూసి అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామ చంద్రస్వామి వారి కల్యాణ మహెూత్సవాన్ని పురస్కరించుకుని గ్రామీణ క్రీడ కబడ్డీకి తొలి ప్రాధాన్యత ఇస్తూ పోటీలకు శ్రీకారం చుట్టిన కమిటీ సభ్యులను అభినందించారు. ఆహ్లాద వాతావరణంలో పోటీలను ముగించాలని కోరారు. పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ తరుపున గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం ఉంటుందని దయాకర్ రెడ్డి హామీ ఇచ్చారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి

**–అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన**
**– మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి రణధీర్ రెడ్డి**



**తరంగాలు/ నరసింహులపేట**
నరసింహుల పేట మండలం రామన్నగూడెం గ్రామంలో అంబేద్కర్ సెంటర్ వద్ద పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి రణధీర్ రెడ్డి ఈ సందర్భంగా కొండ్రెడ్డి రణధీర్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత్ రత్న గ్రహీత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి అట్టడుగు వర్గంలో జన్మించి ఎన్నో అవంతరాలు ఎదురొచ్చిన ఉన్నత చదువులు చదివిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. దళిత సమాజం పునరుద్ధలకు అంకితం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షులు దారెల్లి చింటూ, ఉపాధ్యక్షులు చుక్క నవీన్, దారెల్లి వంశీ, మాజీ అధ్యక్షులు దారెల్లి సంజయ్, నూతన్, కుమార్, కారోబార్ రహీం పాషా తదితరులు పాల్గొన్నారు


## 40 ఎకరాల్లో ఖమ్మం బల్లెపల్లి, రఘునాథపాలెంలో వైద్య కళాశాల నిర్మాణ



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
ప్రభుత్వ వైద్య కళాశాల శాశ్వత భవనాల నిర్మాణం కొరకు ప్రతిపాదిత స్థలాన్ని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఆదివారం పరిశీలించారు.సుమారు 40 ఎకరాల్లో బల్లెపల్లి, రఘునాథపాలెం గ్రామాల్లో వైద్య కళాశాల నిర్మించనున్న స్థలాన్ని కలెక్టర్ గౌతమ్ క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా, ఆదర్శ కళాశాలగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. నిర్మాణ ప్లాన్ లో కళాశాల భవనాలు, విద్యార్థుల హాస్టల్ భవనాలు, అధ్యాపకుల క్వార్టర్స్ లను పరిశీలించారు. హైవే కు కళాశాల ప్రధాన భవనం పేసింగ్ ఉండి, విజుబుల్ గా ఉండాలన్నారు. స్థలమంతా కలియతిరిగి, అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వర రావు, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, తహశీల్దార్లు సిహెచ్. స్వామి, విల్సన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వి.వి.సికి నివాళులర్పించిన మంత్రి తుమ్మల

**–వివిసి ట్రస్టు ద్వారా వైకుంఠధామానికి వాహనాలు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
వి.వి.సి సంస్థల అధినేత వంకాయలపాటి వీరయ్య చౌదరి 25వ వర్ధంతి సందర్భంగా ఘాటు దగ్గర వారి(వివిసి)చిత్రపటానికి వివిజి కుమారుడు వంకాయలపాటి రాజా తో కలసి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, సహకార,టెక్స్టైల్,చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వివిసి ట్రస్టు ద్వారా వైకుంఠధామానికి వాహనాలు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గుత్తా వెంకటేశ్వరావు,ఆళ్ల అంజిరెడ్డి, మిక్కిలినేనీ నరేంద్ర , నాదెండ్ల దీపక్ చౌదరి, పాలకుర్తి నాగేశ్వరరావు, లక్ష్మణరావు , బోడ శ్రావణ్ణతో పాటు కుటుంబ సభ్యులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కుంకుమేశ్వర మాజీ ఆలయ చైర్మన్ గందే వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు.

**–కేక్ కట్ చేసిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా..**



**తరంగాలు/ పరకాల:**
పరకాల పట్టణంలోని ప్రముఖ కుంకుమేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ గందే వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలను ఆదివారం రోజు ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి వెంకన్న జన్మదిన వేడుకలలో పాల్గొని శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు చందుపట్ల సాయి తిరుపతి రెడ్డి, దుంపటి నాగరాజు, నిప్పని సత్యనారాయణ, దామెర మొగిలి, గొర్రె రాజు, సనత్ కుమార్ పటేల్, చందుపట్ల రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి

**తరంగాలు / కామారెడ్డి :**
కామారెడ్డి జిల్లా కేంద్రంలో పాటు పలు మండలాలు గ్రామాల్లో వీధుల్లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల హక్కుల కోసం, పోరాటం చేసిన బహుజన ఆశా జ్యోతి భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలను నిర్వహించామని అన్నారు. జన జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అశ్వక్ గారు అంబేద్కర్ యువజన సభ్యులు , వీరితో పాటు పోల్కంపేట్ గ్రామస్థులు సాజిద్ ఖాన్,హరిభూషణ్, యాదగిరి, తిరుపతి,మణిగిరి నాగరాజునరేష్,వెంకట్,శివయ్య నల్లపొచయ్య,ప్రేమ్, మోహిద్ ప్రభాకర్, సామ్రాట్,సంతోష్ రాకేష్ అవినాష్, ప్రవీణ్,చింటూ, విజయ్, తదితరులు పాల్గొన్నారు. రామారెడ్డి మండల కేంద్రంలో బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి



అంబేద్కర్ సంఘం సభ్యులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ, అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి సంబరాలు నిర్వహించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగా న్ని పరిరక్షించడం మన ప్రథమ కర్తవ్యం అని బిట్ల రాజనర్సు అన్నారు. స్థానిక మండల కేంద్రంలో భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నామని అన్నారు. ఎంతో కష్టపడి నిర్మించిన భారత రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవడం ప్రతి ఒక్కరీ భాధ్యత అన్నారు. ప్రభుత్వాలు మారిన ఏ ఆశయ సాధనలతో రాజ్యాంగాన్ని నిర్మించారో ఆ రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క భారతీయ పౌరుడి మీద ఉందన్నారు. వీటి కోసం తరచూ ప్రశ్నిస్తూ, అంబేద్కర్ ప్రసాదించిన హక్కులను కాపాడుకుంటూ అణగారిన వర్గాలు వెనుకబడిన ఉప కులాలు అభ్యున్నతికే తరచూ పోరాడాలని అన్నారు. అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని అన్ని రంగాల్లో సమానత్వం సాధించా లన్నారు. యువకులు, విద్యార్థులు అంబేద్కర్ జీవితాన్ని ప్రేరణగా తీసుకొని విద్యలో మరింత రాణించి రాజ్యాధికారం వైపు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిట్ల నరసింగరావు , అబ్బ లింగం , తోకల శ్రీధర్, అరే రాజేందర్ , రాజేందర్ గాదం, రవికుమార్, వీరయ్య , కృష్ణ , జంగం లింగం, హాబీబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు.

**– అలుపెరుగని పోరాట యోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.**
**– కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ లాలు నాయక్.**

**డోర్నకల్, ఏప్రిల్**
ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలు డోర్నకల్, కురవి, సీరోల్ మండలాల వ్యాప్తంగా డోర్నకల్ మున్సిపాలిటీ, గొల్లచెర్ల గ్రామంలోని ఎక్స్ రోడ్ వద్ద కెవిపిఎస్ మండల అధ్యక్షుడు పెంకటి వెంకట రాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రజా సంఘాల నాయకులు , కుల సంఘాల నాయకులు,అంబేద్కర్ యువజన సంఘాలు, వివిధ పార్టీ ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన



నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు ముఖ్య నాయకులు మాట్లాడుతూ స్వేచ్ఛ సమానత్వం కోసం, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి మహనీయుడు అంబేద్కర్ కొని ౼డారు. భారత రాజ్యాంగంలో కల్పించిన హక్కులు బలహీనవర్గాల ప్రజలకు అందినప్పుడే ఆయనకిచ్చే నిజమైన నివాళులని అన్నారు. రాజ్యాంగంలో కల్పించిన హక్కుల కోసం యువత అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ లాలు నాయక్,కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ సంఘటన జిల్లా అధ్యక్షుడు వెంకన్న,బానోత్ కాస్నా నాయక్, తాటికొండ శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ గంధంసిరి ఉపేందర్, మాజీ ఉప సర్పంచ్ సురేష్, గూడూరు వెంకన్న,కొడవండ్ల గిరి, ఐలి వెంకన్న, మేకపోతుల వెంకన్న, పరిస్య నాయక్, బొంపల్లి శ్రీను, వివిధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు,వవిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు

**–అంబేద్కర్ సన్నిధిలో మహా అన్నదాన కార్యక్రమం**
**–అంబేద్కర్ యూత్ సభ్యులు**
**– రాజ్యాంగ పరిరక్షణకై ఉద్యమిద్దాం**

**తరంగాలు/ నరసింహుల పేట**
భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డా.బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల నివాళులర్పించారు. నర్సింలపేట మండలం బొజ్జన్నపేట గ్రామం నడిబొడ్డున అంబేద్కర్ విగ్రహం ఆ మహనీయుని సన్నిధిలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం అంబేద్కర్ యూత్ సభ్యుడు అంబేద్కర్ ఆలోచన సమాచార సభ్యుడు బేతమల శ్రీకాంత్ మాట్లాడుతూ డా.బి.ఆర్ అంబేద్కర్ అనగారిన ప్రజల హక్కుల సాధనకై పౌర హక్కుల అమలుకై తన జీవితాంతం పోరాడిన మహా నాయకుడు డా. బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశానికి



స్వాతంత్రం రాకముందు అంటరానితనంగా బానిసలుగా చూడబడే దళిత అనగారిన వర్గాల ప్రజలకు భారత రాజ్యాంగంలో ఓటు హక్కు కల్పించి సమాన అవకాశాలు కల్పించినటువంటి మహనీయులు అంబేద్కర్ కాబట్టి భారతదేశంలో రాజ్యాంగంపై పెను ప్రమాదం పొంచి ఉన్నందున భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ఎస్సీ,ఎస్టి,బీసీ మైనారిటీ కులాల ప్రజలపై ఉందని మరోసారి దేశంలో బి. జె. పి ప్రభుత్వం అధికారంలోకి రాకుండ దేశ ప్రజలంతా అప్రమత్తంగా ఉండి రాజ్యాంగ పరిరక్షణ కొరకై నిత్యం పోరాటాలు చేయవలసిన అవసరం దళిత అనగారిన వర్గాల ప్రజలపై ఉందని పిలుపునిస్తున్నాం. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు చింతమల యాకయ్య పెద్ద మల్ల గిరిప్రసాద్ కందుకూరి యాకయ్య బేతమల వేణు కుమార్ బొటమంచి సురేష్ సిలువేరు వినోద్,బి.ప్రశాంత్ సన్నీ,అఖిల్, పవన్, కార్తీక్, శ్రీహరి, చరణ్ తదితర సభ్యులందరూ పాల్గొన్నారు.

## నేడు పాలకుర్తికి ఇద్దరు మంత్రులు రాక



**తరంగాలు / పాలకుర్తి**
పాలకుర్తి మండల కేంద్రంలోని బృందావన్ గార్డెన్ లో నేడు (సోమవారం) రోజున వరంగల్ పార్లమెంట్ సమీక్ష సమావేశం ఉదయం10 గంటలకు ఎమ్మెల్యే మామిడాల యశస్వి రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యతో పాటు ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి... హౌసింగ్, రెవెన్యూ, సమాచార ప్రజా సంబంధాల శాఖ మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యావరణ అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ హాజరు కానున్నారు. వీరితో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 133వ, జయంతి

**తరంగాలు ప్రతినిధి/వెంకటాపురం :**
ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతిని దళిత, ఆదివాసీ సంఘాలు ఘనంగా నిర్వహించాయి. ఈసందర్భంగా అంబేద్కర్ వాది దళిత సంఘం సీనియర్ నాయకులు కాల్వ సుందర్ రావు గజమాలతో



అంబేద్కర్ విగ్రహానికి పూలాభిషేకం చేసిన అనంతరం మాట్లాడుతూ, 18వ శతకం లో అంటరానితనం, అస్పృశ్యత, నిరక్ష్యరాశ్యతతో మగ్గిపోతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సమాజ హితం కోసం వారిని మనుష్యులుగా గుర్తించాలని, అసమానతలకు వ్యతిరేకం గా తన జీవితకాలం పోరాటం చేసిన మహనీయుడని కొనియాడారు. శువిశాల భారతావనికి రాజ్యాంగం అందించి నిమ్న జాతులకు సర్వహక్కులు కల్పించి సమాజంలో భాగస్వామ్యం చేసిన త్యాగశీలి అని అన్నారు. ఆ మహనీయుని ఆలోచనా విధానం లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సమాజం పయనించాలని అప్పుడే అంబేద్కర్ ఆశయాలను కొనసాగించిన వారము అవుతామని తెలిపారు. కొడారి ధీరన్ అధ్యక్షన జరిగిన ఈ జయంతి ఉత్సవ వేడుకలో దళిత, ఆదివాసీ, బీసీ సంఘాల నాయకులు చల్లారి ఎల్లయ్య, సాధనపెల్లి చిట్టిబాబు, తిప్పనపెల్లి రాంబాబు, వేల్పుల మల్లేష్, సయ్యద్ హుస్సేన్, సంఖ్య ఆదినారాయణ, హరి ప్రసాద్, గాండెర్ల నాగేశ్వరావు, సాధనపెల్లి శ్రీను, వంకాయల, వెంకటేశ్వర్లు, కిరణ్, వేల్పుల రామ్ కుమార్, యాసం రమేష్, చిట్టెం టాకయ్య, లక్ష్మీనారాయణ, జాడి ఈశ్వర్, నాని, చిట్యాల సాగర్, మంచాల భూషణం, ఉయిక శంకర్, పూనెం రామచందర్, పర్షిక సతీష్, తోకల శివ, వేల్పుల నవీన్, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ తత్త్వవేత్త బాబా సాహెబ్ అంబేద్కర్

**-యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్**



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

ప్రపంచ తత్త్వవేత్త బాబా సాహెబ్ అంబేద్కర్ అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు,విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో ఉదయం నిర్వహించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలు ఎస్ సి, ఎస్ టి సెల్ సంచాలకులు డాక్టర్ తుమ్మల రాజమణి అధ్యక్షతన నిర్వహించిన సమావేశం లో ముఖ్య అతిదిగా విచేసి ఉద్యోగులను, విద్యార్థులను,పరిశోధకులను ఉద్దేశించి ప్రసంగించారు,బాబా సాహెబ్ బాల్యం నుంచే వివక్ష, నిర్లక్ష్యానికి గురి అయినారని అన్నారు,అయన జీవితం పూలపాన్పు కాదు,అంతా ముళ్ళ బాటే అయనప్పటికీ ప్రతికూల పరిస్తితులను ఎదుర్కొని ఈ సమాజానికి అయన చేసిన సేవలు నేటి తరం యువత,విద్యార్థి లోకం గుర్తుంచుకోవాలి అన్నారు,విద్య ద్వారానే విజ్ఞానం,విజ్ఞానం తో సంఘటితమై తద్వార పోరాటం, దీని ద్వార మార్పు వస్తుంది అని బాబాసాహెబ్ ఆచరించారు అదే అయన బోదించారని,కులం,మతం అడ్డుగోడలను దాటి మనిషిని మనిషి గా ప్రేమంచటం బాబా సాహెబ్ నేర్పారు,నేటి తరం దానిని అవలంబించాలి అన్నారు,భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవటం ద్వార మనలను మనం కాపాడుకోగాలుగతం అన్నారు, విశ్రాంత విశ్వవిద్యాలయ ఆచార్యులు, పూర్వపు దూర విద్య కేంద్ర సంచాలకులు ఆచార్య ఎం.ఎర్రగట్టు స్వామి తన విస్తృత ఉపన్యాసం "అంబేద్కర్స్ థియరీ అండ్ ప్రాక్టీసెస్" లో మాట్లాడుతూ సామజిక రుగ్మతలు పారద్రోలటానికి బాబా సాహెబ్ కృషి చేసారు అన్నారు,పోరాటాలు,త్యాగాల కొలిమి ద్వార మానవత్వ ఉన్నత శిఖరాలు అధిరోహించిన వ్యక్తీ బాబాసాహెబ్ అని కొనియాడారు, బాల్యం నుంచే ఎన్నో అవమానాలు, వివక్షలు,ఇసాడింపులు ఎదురుకొని మొక్కవోని దీక్షతో తన వాళ్ళు, తన తరువాతి తరం బాగా ఉండాలని కోరుకున్నారు, విద్య నిరాకరణ కు గురి అయిన వ్యక్తి ప్రపంచ మేధావులు వరుసలో విశ్వ విఖ్యాత జ్ఞాన వంతుడు గా ముందు ఉన్నాడు అన్నారు,వివక్ష, నిరాదరణ,అవిద్య,సామజిక పరిస్థితులు,వెనుకబాటు తనం, కులం ఇవి అన్ని ఆయనలో ప్రేరణ కల్పించాయి అన్నారు, అయన చదువు తన కోసం కాకుండా సమాజ ఉన్నతికి ఉపయోగించాడు అన్నాడు, అజాతశత్రువు గా, గొప్ప ఓర్పు కలిగిన వ్యక్తిగా నిలబడ్డాడు, పుస్తకాలే వ్యక్తీ మనో మాలిన్యాన్ని దూరం చేసే వి అని ప్రగాఢంగా నమ్మిన వ్యక్తీ అన్నారు, ప్రతిభ వంతుడుగా, మేధావి గా, విద్యవంతుడుగా, మానవతా వాదిగా భారత రాజ్యాంగ బాధ్యతను తీసుకోని ప్రపంచమే గర్వించే రాజ్యాంగాన్ని తీసుకోని వచ్చారు అన్నారు, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రతుత్వం, ఆత్మగౌరవ నినాదాలు చేసాడు అన్నారు, కుల వివక్షే అబివృద్ధి కి అడ్డంకు అని బాబా సాహెబ్ గుర్తించారు అని అన్నారు, విద్య, వైద్యం అందరికి ఉచితంగా ఉండాలి అన్నారు, చట్టం పరిధిలో అన్ని జరగాలి అని అంబేద్కర్ కోరుకున్నారు అన్నారు, బాబా సాహెబ్ అందించిన గొప్ప ఆయుధం ఓటు అని "ఒకరిని రాజు చేయాలన్న, బానిస చేయాలన్న వోటర్ చేతిలోని ఓటు కు మాత్రమే సాధ్యం అని, ఓటు ప్రాధాన్యతను ఆనాడే గుర్తించిన మహొన్నత వ్యక్తీ బాబాసాహెబ్ అని కీర్తించారు, బుద్దుని బోధనలు అవలంబించాడు అన్నారు, అయన అష్టాంగ మార్గాన్ని త్రికరణ శుద్ధి గా అవలంబించారు, జాతీయ వాదిగా సంపూర్ణ స్వాతంత్రం కోరాడు, సామజిక అసమానతలు తగ్గటానికి రిజర్వేషన్ లు గుర్తించాడు అన్నాడు, ఇంకా అబివృద్ధి కి దూరం గా ఉన్న వారికీ తమ వంతు సహాయం అందించాలి అన్నారు, రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి మాట్లాడుతూ యువత బాబా సాహెబ్ నుంచి అయన హార్డ్ వర్క్ కల్చర్ ను నేర్చుకోవాలి అన్నారు, విజయం అంత సునాయాసం గా రాదు కష్టించి పని చేసినప్పుడే సాధ్యం అన్నారు, సభకు అద్యక్షత వహించిన సెల్ సంచాలకులు డాక్టర్ తుమ్మల రాజమణి తన తోలి పలుకల లో మాట్లాడుతూ బాబా సాహెబ్ బాల్యం నుంచే వివక్ష కు గురి అయినారు అని, కనీస అవసరాలు కుడా పొందలేని పరిస్థితి నుంచి ప్రపంచ దేశాల్లోని ముఖ్య విశ్వవిద్యాలయాల్లో విద్య ను అభ్యసించి భారత దేశంలో బ్రిటిష్ కాలం లో అటు తరువాత స్వాతంత్ర భారతం సంస్కరణలకు బీజాలు వేసాడు అని, కుల వివక్ష కు వ్యతిరేఖం గా కృషి చేసారని, రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియా స్థాపన, కార్మిక సంస్కరణలు, చట్టాల రూపకల్పన, వేతనాలు, నూతన రాష్ట్రాల ఆవశ్యకత, సామజిక సంస్కరణలకు అయన కార్యరూపం భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ భీమ రావ్ రాంజీ అంబేద్కర్ చేసారు అని అన్నారు, 2023 ఏప్రిల్ నుంచి 2024 ఏప్రిల్ మధ్య డాక్తోరాటే లు పొందిన పరిశోధకులను శాలువా, జ్ఞాపిక తో సన్మానించారు, అంతకు ముందు దూర విద్య కేంద్ర ప్రాంగణం లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు, సభ ప్రారంభానికి ముందు జ్యోతి ప్రజ్వలన, చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు, ఇంజనీరింగ్ కళాశాల ఒప్పంద అధ్యాపకురాలు డాక్టర్ లక్ష్మి స్వాగతం పలుకగా, ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీరాజ్ వల్లాల వందన సమర్పణ గావించారు,విశ్రాంత ఆచార్యలు ఆచార్య పి.కృష్ణమాచారి పద్యాలనూ పాటించగా,ఆచార్య చింతకింది సమ్మయ్య తో పాటు పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పోస్టులు సృష్టించుకోవడం సరికాదు

**- రామారెడ్డి మండలం కామారెడ్డి నియోజకవర్గం కార్యకర్తల వినతి**



తరంగాలు / కామారెడ్డి :

పోస్టులు సృష్టించుకోవడం సరికాదని రామారెడ్డి మండలం కామారెడ్డి నియోజకవర్గ కార్యకర్తలు ఎద్దేవా చేశారు. ఆదివారం మండల కేంద్రంలో రామారెడ్డి మండలం కామారెడ్డి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గ మండల కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు రామారెడ్డి మండలం కామారెడ్డి నియోజకవర్గ స్థాయి కార్యవర్గ సభ్యులు ఎటువంటి తీర్మానం లేకుండా మండల అధ్యక్షుడిగా పలు పోస్టులను సృష్టించుకుని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు మాజీ మంత్రి శబ్బీర్ అలీ ఆదేశాల మేరకు రామారెడ్డి మండలం కామారెడ్డి నియోజకవర్గ కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవాల్సి ఉందని అన్నారు కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి విభేదాలు లేకుండా పార్టీలు మారకుండా పని చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో రామారెడ్డి మండల జడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి, బట్టు తండా మాజీ సర్పంచ్ రెడ్డి నాయక్, జిల్లా జనరల్ సెక్రెటరీ విట్టల్ నాయక్, తండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోహన్ నాయక్ ,స్కూల్ తండా రవీందర్ నాయక్, బట్టు తండా రాజు నాయక్, మద్దికుంట దుంపల బాలరాజు, దేవా గౌడ్, రఘుపతి, రాజు, ప్రేమ్ కుమార్, బాలరాజు,రెడ్డిపేట్ చంద్ర నాయక్, చందర్ నాయక్, రాజు నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బాబూజీ నగర్ చౌరస్తాలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి



ఆదివారం కాజిపేట అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బాపూజీ నగర్ చౌరస్తా లో డాక్టర్ బి అర్ అంబేద్కర్ జయంతి నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమనికి ముఖ్య అధితిగా సంఘం అధ్యక్షులు సిలువేరు విజయభాస్కర్ పాల్గొని అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించినరు అనంతరం సిలువేరు విజయభాస్కర్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. భారతీయ సమాజంలో అన్ని రకాల అణచివేత, అసమానతలు తొలగిస్తేనే అభివృద్ధి సాధ్యమని రాజ్యాంగ నిర్మాత గుర్తించారని తెలిపారు. విద్యావేత్తగా, న్యాయ నిపుణుడిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజికవేత్తగా దేశ సంక్షేమం కోసం విపత్కరపరిస్థితుల్లోనూ ఆయన పనిచేశారన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఇప్పుడు భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, రాజ్యాంగాన్ని రద్దు చేసే ప్రయత్నంలో భారతీయ జనతా పార్టీ ఉందని అన్నారు. మళ్లీ బలహీన వర్గాలను వెనక్కి నెట్టే ప్రయత్నం బిజెపి చేస్తుందని తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధనకు మనమంతా కలిసి కట్టుగా ఒక్క తాటి పై ఉన్నడాలియనిన్నారు ఈ కార్యక్రమం లో నాయకులు మాజీ కార్పొరేటర్ గోల్కొండ రామ్ బాబు, ఉపాధక్షులు భూషపాక శ్రీనివాస్, కోశాధికారి జెరిపోతుల వెంకటేష్, ఉప కోశాధికారి సదరం మహేశ్వర్ రావు,మాతంగి స్వామి, కాళేశ్వరపు రేణుక, ఏనగందుల మాలతి, ఈశ్వరమ్మ,రాజమణి గోల్కొండ అన్వేష్, గాజులు ప్రసాద్, కొమ్ము మల్లేష్, మాట్ల సుమన్ తదితరులు పాల్గొన్నారు

## కళాకారులకు పుట్టినిల్లు ఓరుగల్లు

**-ఆల్ ఇండియా రేడియో మాజీ డైరెక్టర్ చల్లా జైపాల్ రెడ్డి**

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి



ఓరుగల్లు నగరం కళాకారులకు పుట్టినిల్లు అని ఆల్ ఇండియా రేడియో మాజీ ఉప సంచాలకులు చల్లా జైపాల్ రెడ్డి అన్నారు.వరంగల్ రేడియో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు మోటె చిరంజీవి ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండ లోని పబ్లిక్ గార్డెన్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ రేడియో కేంద్రం ఎంతోమంది కళాకారులకు అవకాశం కల్పించిందని అన్నారు.ఎంతోమంది వ్యాఖ్యాతలు ఇక్కడ పనిచేసి పేరు ప్రతిష్టలు సంపాదించారని అన్నారు.వ్యాఖ్యాతలకు గతంలో ఉన్నటువంటి కార్యక్రమాలు ఇప్పుడు లేవు అని అలాగే వ్యాఖ్యాతల కార్యక్రమాలు అప్పటికంటే ఇప్పుడు తగ్గాయని అన్నారు. చక్కటి స్వరముతో కార్యక్రమాలను వ్యాఖ్యాతలు విజయవంతం చేస్తున్నారని అన్నారు.వరంగల్ రేడియో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు.అనంతరం రిటైర్డ్ సీనియర్ వ్యాఖ్యాతలు నెల్లుట్ల సంధ్య మరియు మొగిలిచర్ల జనార్దన్ లనుఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి, సన్మానం చేయడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు.అలాగే రేడియో తో వున్న 30 సంవత్సరాల అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ రేడియో జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అర్షం సదానందం,గౌరవ సలహాదారు డాక్టర్ ఎల్లయ్య,అసోసియేషన్ నాయకులు ఓదెల కృష్ణ,డాక్టర్ చంద్రశేఖర్,రామకృష్ణ,డాక్టర్ శ్రీనివాస్,పంకజ్ మోహన్, స్వప్న,స్వాతి,భాగ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి



బహుజన్ సమాజ్ పార్టీ(బి ఎస్ పి)ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి పూలమాల వేసి నివాళులర్పించిన హనుమకొండ జిల్లా ఇంచార్జి కన్నం సునిల్ అనంతరం ఈ సందర్భంగా కన్నం సునిల్ మాట్లాడుతూ.అంటరానితనంపై మండిన పెనుమంట,బడుగు బలహీన వర్గాల చీకటి జీవితాల వెలుగు రేఖ,ఆధునిక భారతావని నిర్మాత,తెలంగాణ రాష్ట్ర ప్రధాత... భారతరత్న డా?బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ...ఇవాళ అంబేద్కర్ కు నివాళులు అర్పించాలంటే రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉండాలి అని అన్నారు.మతం ముసుగులో దేశ ఆధునిక సామాజిక విలువలను ప్రశ్నిస్తున్న శక్తులకు వ్యతిరేకంగా నిలబడాలి...ఇవాళ అంబేద్కర్ కు నివాళులు అర్పించాలంటే అణచివేతను రూపుమాపాలి.. అణగారిన వర్గాల ప్రక్షాన నిలబడాలి ఏ కులంలో పుట్టామన్నది మనం నిర్ణయించుకోలేదు ఏ వర్గంలో పుడతామనేది నిర్ణయించుకోలేం కానీ పుట్టిన తరువాత ఎవరి వైపు ఉంటాం అంబేద్కర్ జీవితం నుంచి నిజమైన స్ఫూర్తి ఒక ప్రజాస్వామిక లౌకిక సామాజిక సమానత స్వేచ్ఛ భారతావనిని నిర్మించుకున్నప్పుడె నిజమైన నివాళి అన్నారు. కాపాడుకుందాం భారత రాజ్యాంగాన్ని.! బహుజన రాజ్యాన్ని సాధిద్దాం.!! అని ఈ సందర్భంగా తెలిపారు.

## రక్తదాన శిబిరం విజయవంతం..

తరంగాలు /వరంగల్ ప్రతినిధి




గవర్నమెంట్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నర్సంపేట పట్టణం లో సంఘమిత్ర యూత్ ఆర్గనైజేషన్ నర్సంపేట,యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని బ్లడ్ క్యాంప్ ఆర్గనైజర్స్ బ్లడ్ డోనర్ , బ్లడ్ మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , సంఘమిత్ర యూత్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గొంగళ్ళ అశోక్ నిర్వహించడం జరిగింది. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా గవర్నమెంట్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నర్సంపేట సూపరిండెంట్ డాక్టర్ పి.గోపాల్ ప్రారంభించి , రక్తదాతలకు సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది. ఈ రక్తదాన శిబిరంలో 25 యూనిట్ల రక్తాన్ని సేకరించి గవర్నమెంట్ బ్లడ్ సెంటర్ నర్సంపేటకు ఇవ్వడం జరిగింది. రక్తదానం చేసిన ప్రతి ఒక్క రక్తదాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. సంఘమిత్ర యూత్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గొంగళ్ళ అశోక్ , సంఘమిత్ర యూత్ ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షులు తోట రవి , ప్రోగ్రాం కోఆర్డినేటర్ అలవాల తేజస్వి , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , బ్లడ్ మోటివేటర్ మరియు వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) ,చేపూరి ప్రశాంత్ రక్తదాతల వివరాలు సతీష్ ,సుధీర్ ,రాకేష్ , అభిలాష్ , వీరేందర్ ,తిలక్ ,నరేష్ , వేణుగోపాల్ , రంజిత్ ,శశిధర్ , శంకర్ ,కిరణ్ ,రఫీ ,కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ ,గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , మునిగాల రాంప్రసాద్ ,ఉప్పరపల్లి రాజ్ కుమార్ ,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కళ్యాణి ,ల్యాబ్ టెక్నీషియన్ ఎన్ శ్రీనివాస్ ,బుచ్చిరాజు ,స్టాఫ్ నర్స్ హిమబిందు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నవ సమాజ స్నాప్నికుడు అంబేద్కర్

**-అంబేద్కర్ ఆశయ సాధనే యువతకి స్ఫూర్తి దాయకం**

**-భారతరత్న కి నివాళులు అర్పించడం ప్రతి భారతీయ పౌరుని బాధ్యత..**

**-యువ నాయకులు చిటూరి రాజు...**



తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట

వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద వర్ధన్నపేట పట్టణ యువత ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యువ నాయకులు చిటూరి రాజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం చిటూరి రాజు యువతని ఉద్దేశించి మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత దళిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన ఏకైక వ్యక్తి ,మహానేత నవ సమాజం స్నాప్నికుడు భారత రాజ్యాంగ న్యాయ కోవిదుడు ఆర్థికవేత్త భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు ఏప్రిల్ 14న జరుపుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు. తను రచించిన భారత రాజ్యాంగంలో యువత అభ్యున్నతికి భారత పౌరుల ఆశా సాధనకై మొదటి ప్రాధాన్యతగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. తన మేదస్సుకు ప్రపంచ దేశాలు సైతం మెచ్చుకుని అతిశయ యోక్తులయ్యారని అందుకే వారి వారి దేశాలలో అంబేద్కర్ యూనివర్సిటీలో విగ్రహాలు నెలకొల్పుకోవడం జరిగిందని, అంశాలని పూర్తిగా తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ రోజున యువత తన ఆశ సాధనలను స్ఫూర్తిదాయకంగా తీసుకుని వారి వారి భావితరాలకు పునాది వేసుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో చిటూరు రాజు వెంట యువత, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 44వ డివిజన్ కడిపికొండ లో అంబేద్కర్ జయంతి వేడుకలు



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

హన్మకొండ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం 44వ డివిజన్ కడిపికొండ నేడు భారతరత్న, డా.బి.ఆర్.అంబెద్కర్ జయంతి సందర్భంగా 44వ డివిజన్ కడిపికొండ లో అంబెద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన తెలంగాణ ఉద్యమకారులు భారత రాష్ట్ర సమితి హన్మకొండ జిల్లా సీనియర్ నాయకులు సమ్మన్వయ సభ్యులు బస్కెరాజేందర్, దామెరుప్పుల శంకర్ బాబు, ఐదులపురం సతీష్ చారి, సూతారపు శరత్ , బస్కె శ్రీవర్ధన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

MOVIES TIME
సోమవారం 15 ఏప్రిల్ 2024
తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper





# క్రేజీ ఆఫర్ పట్టేసిన మీనాక్షి చౌదరి..

ఆమె అందానికే అసూయ పుట్టేలా ఉంటుంది. మంచిగా నటిస్తుంది కూడా. కానీ సరైన అవకాశాలే రావడం లేదు. తను ఇంకెవరో కాదండోయ్.. మీనాక్షి చౌదరి. సంక్రాంతి పండక్కి రిలీజైన గుంటూరు కారంలో ఈ బ్యూటీ సెకండ్ హీరోయిన్‌గా నటించింది. అయినా ఇద్దరి మధ్య మంచి సీన్స్, సాంగ్స్ పడకపోవడంతో అభిమానులు హర్టయ్యారు. తాజాగా ఈ బ్యూటీ ట్రాక్‌లో పడ్డట్లే అనిపిస్తుంది. వరుసగా అవకాశాలు వస్తున్నాయి మీనాక్షికి. దళపతి విజయ్ నటిస్తున్న.. 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్' సినిమాతో పాటు దుల్కర్ సల్మాన్ నటిస్తోన్న లక్కీ భాస్కర్ అనే మూవీ కూడా చేస్తోంది. మెగా హీరో వరుణ్ తేజ్‌తో మట్కాలో నటిస్తోంది. తాజాగా ఈమె మరో క్రేజీ ఆఫర్ పట్టినట్లు టాక్ నడుస్తోంది. 'సైంధవ్' సినిమాతో అదరగొడతాడనుకున్న వెంకటేష్.. నిరాశపరిచాడు. అయినా లేట్ చేయకుండా తన నెక్స్ట్ మూవీని ఇటీవల అనౌన్స్ చేశారు. తనకి రెండు సూపర్ హిట్స్ ఇచ్చిన అనిల్ రావిపూడితో కొత్త మూవీ అనౌన్స్ చేశాడు వెంకీ. ఉగాది నాడు అధికారికంగా ప్రకటించిన ఈ చిత్రంలో హీరోయిన్‌గా మీనాక్షి చౌదరిని ఫైనల్ చేశారనటి టాక్. త్వరలోనే దీనిపై స్పష్టత రానుంది. ప్రస్తుతం ది గోట్, లక్కీ భాస్కర్ సినిమాల షూటింగ్‌తో బిజీగా ఉంది మీనాక్షి. త్వరలోనే వెంకీ-అనిల్ రావిపూడి చిత్ర షూటింగ్ కూడా మొదలయ్యే చాన్స్ ఉంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌పై ప్రొడ్యూసర్ దిల్ రాజు ఈ మూవీ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం ఇవ్వబోతున్నారు. 2025 సంక్రాంతి సందర్భంగా ఈ సినిమాను విడుదల చేయాలనుకుంటున్నారు.

# గెట్ రెడీ ప్రభాస్ ఫ్యాన్స్.. సలార్ వచ్చేస్తున్నాడు..!

గ్లోబల్ స్టార్ హీరో ప్రభాస్ కాంపౌండ్ నుంచి వచ్చిన చిత్రం సలార్ . కేజీఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో రెండు పార్టులుగా తెరకెక్కుతుంది. ప్రపంచవ్యాప్తంగా 2023 డిసెంబర్ 22న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైన విషయం తెలిసిందే. పార్టు 1 బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపించగా.. ప్రభాస్ టీం మరోవైపు సీక్వెల్ షూట్‌కు రెడీ అవుతున్నారు.థియేటర్లను షేక్ చేసిన సలార్ డిజిటల్ ప్లాట్‌ఫాంలోనూ తన రేంజ్ ఏంటో చూపిస్తోంది. తాజాగా ఈ రెండు ప్లాట్‌ఫాంలలో సినిమా చూడని వారి కోసం గెట్ రెడీ అంటున్నాడు ప్రభాస్. సలార్ ఫైనల్‌గా టీవీల్లో సందడి చేయబోతుంది. సలార్ ఒరిజినల్ తెలుగు వెర్షన్ ఏప్రిల్ 21న స్టార్ మాలో సాయంత్రం 05:30 గంటల నుంచి ప్రీమియర్ కానుంది. ఇంకేంటి సలార్‌ను కుటుంససమేతంగా చూసేయండి మరి. సలార్ పార్టు 1 ప్రస్తుతం పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ నెట్‌ఫ్లిక్స్, డిస్నీ ప్లస్ హాట్‌స్టార్లలో సక్సెస్‌ఫుల్‌గా స్ట్రీమింగ్ అవుతోంది. నెట్‌ఫ్లిక్స్ ఇండియాలో కూడా సలార్ హవా కొనసాగించింది. నెట్‌ఫ్లిక్స్ ఇండియా చార్ట్స్‌లో సలార్ పార్టు 1 అత్యధిక వ్యూయర్‌షిప్‌తో నంబర్ 1 స్థానంలో నిలిచింది. తెలుగు, తమిళ్ వెర్షన్స్ టాప్ 2 స్థానాల్లో నిలువగా.. కన్నడ, మలయాళ వెర్షన్లు 5వ, 7వ స్థానంలో నిలిచినట్టు ఇప్పటికే అప్‌డేట్స్ వచ్చాయి. సలార్ నెట్‌ఫ్లిక్స్ టాప్ 10 గ్లోబల్ చార్ట్స్ (నాన్ ఇంగ్లీష్ కేటగిరి)లో మూడో స్థానంలో నిలవడం మరో విశేషం. ఓటీటీలో విడుదలైన తొలి వారంలోనే వరల్డ్‌వైడ్‌గా ఈ రేంజ్‌లో పాపులారిటీ అందుకున్న తెలుగు సినిమాగా టాప్‌లో నిలిచింది. సలార్‌లో శృతిహాసన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. జగపతి బాబు, మాలీవుడ్ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్, బాబీ సింహా, ఈశ్వరీ రావు, శ్రియారెడ్డి, జాన్ విజయ్, సప్తగిరి, సిమ్రత్ కౌర్, పృథ్వీరాజ్ ఇతర కీలక పాత్రలు పోషించారు. హొంబలే ఫిలిమ్స్ బ్యానర్‌పై విజయ్ కిరగందూర్ తెరకెక్కించిన ఈ చిత్రానికి రవి బస్రూర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు.







# ఫుడ్ బిజినెస్‌లోకి రకుల్ ప్రీత్ సింగ్ ఎంట్రీ.?


టాలీవుడ్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ సినిమాతో తెలుగులో ఎంట్రీ ఇచ్చి సూపర్ బ్రేక్ అందుకుంది. ఆ తర్వాత తారక్, రాంచరణ్, మహేశ్ బాబు, రవితేజ లాంటి స్టార్ హీరోలతో నటించి వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. ఈ భామ ప్రస్తుతం హిందీ ప్రాజెక్టులపైనే ఎక్కువ ఫోకస్ పెట్టింది. రకుల్ రీసెంట్‌గా యాక్టర్ కమ్ ప్రొడ్యూసర్ జాకీభగ్నానీ (బాయ్ ఫ్రెండ్)తో వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టిందని తెలిసిందే. ఈ ఇద్దరూ గోవాలో జరిగిన వెడ్డింగ్ ఈవెంట్‌తో ఒక్కటయ్యారు. అయితే రకుల్ ప్రీత్ సింగ్ తాజాగా ఫుడ్ బిజినెస్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే రకుల్ ఫిట్‌నెస్ వ్యాపారంలో అడుగుపెట్టిన విషయం తెలిసిందే. హైదరాబాద్, వైజాగ్‌లలో జిమ్‌లను ఏర్పాటు చేసింది. చాలా మంది స్టార్ హీరోలు ఈ జిమ్‌లకు వెలుతుంటారు. మరోవైపు వెల్ బీయింగ్ న్యూట్రిషన్, వెల్ నెస్ న్యూట్రిషన్ బ్రాండ్స్‌లో రకుల్‌కు పార్ట్‌నర్‌షిప్ ఉంది. అయితే ఇవికాకుండా నేరుగా ఫుడ్ బిజినెస్‌లోకి రకుల్ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలుస్తుంది. హైదరాబాద్‌లో 'ఆరంభం' పేరుతో ఓ వెజ్ రెస్టారెంట్‌ను ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. మాదాపూర్‌లో ఈ నెల 16న ఈ రెస్టారెంట్ ఓపెన్ కానున్నట్లు సమాచారం. ఇందులో మిల్లెట్స్‌తో చేసిన వంటకాలు లభించనున్నాయి. దీనిపై రకుల్ క్లారిటీ ఇవ్వవలసి ఉంది.

# సూర్య 'కంగువ' నుంచి కొత్త పోస్టర్ రిలీజ్

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా కంగువ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ సూర్య 42 ప్రాజెక్ట్‌గా వస్తోంది. స్టూడియో గ్రీన్-యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీ 3డీ ఫార్మాట్‌లో సందడి చేయనుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి కంగువ గ్లింప్స్ తో పాటు పోస్టర్‌లు విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే.. డా.బీఆర్ అంబేద్కం జయంతి, తమిళ నూతన సంవత్సరం సందర్భంగా ఈ మూవీ నుంచి కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. ఇక ఈ పోస్టర్లో ఈ సినిమాను 2024లో విడుదల చేయనున్నట్లు మేకర్స్ తాజాగా ప్రకటించారు. ఇక ఈ పోస్టర్‌లో సూర్య టైం లుప్‌లో కనిపిస్తున్నాడు. అయితే విడుదల తేదీని మాత్రం మేకర్స్ ప్రకటించలేదు. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ కీలక పాత్రలో నటిస్తున్నాడని తెలిసిందే. సూర్య కెరీర్‌లో బ్లాక్ బస్టర్ ఆల్బమ్స్ అందించిన రాక్ స్టార్ దేవీశ్రీ ప్రసాద్ కంగువ చిత్రానికి బ్యాక్ గ్రౌండ్ స్కోర్, మ్యూజిక్ అందిస్తున్నాడు. కంగువ గతానికి, ప్రస్తుతకాలానికి మధ్య ఉండే కనెక్షన్‌తో సాగే స్టోరీలైన్ ఆధారంగా కంగువ తెరకెక్కుతున్నట్టు ఇన్‌సైడ్ టాక్. ఈ ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుండగా.. రిలీజ్ డేట్‌పై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. సూర్య మరోవైపు సుధా కొంగర డైరెక్షన్‌లో సూర్య 43లో కూడా నటిస్తున్నాడు



# ఈ చెలియ సిగ్గు సంపంగి సోయగమే..



తన చూపుల సంద్రంలో పడి కొట్టుకుపోయే ఎన్నో హృదయాలు.. ఈ వయ్యారాల సోయగం ముందు అల్లాడిపోయే కుర్రాళ్ల హృదయాలు అనేట్లుగానే కనిపిస్తుంది ఆషికా రంగనాథ్. నల్లని చీరలో మరింత అందంగా మెరిసిపోతుంది ఈ కన్నడ భామ. కన్నడ సినీ పరిశ్రమలో టాప్ హీరోయిన్ గా గుర్తింపు తెచ్చుకున్న ఈ సుందరి.. ఇప్పుడు తెలుగులో అదృష్టాన్ని పరీక్షించుకుంటుంది. నందమూరి హీరో కళ్యామ్ రామ్ సరసన అమిగోస్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఫస్ట్ మూవీ ఆశించినంతంగా ఆకట్టుకోలేక పోయింది. కానీ అందం, అభినయంతో స్పెషల్ అట్రాక్షన్ అయ్యింది ఆషికా. ఆ తర్వాత కొన్నాళ్లపాటు సైలెంట్ అయిన ఈ బ్యూటీ.. ఈ ఏడాది నా సామిరంగ సినిమాతో అలరించింది. అక్కినేని నాగార్జున నటించిన నా సామిరంగ సినిమాలో వరలక్ష్మీ పాత్రలో మరోసారి వెండితెరపై మాయ చేసింది. అందం, టాలెంట్ ఎంత ఉన్న ఈ బ్యూటీకి తెలుగులో మాత్రం అంతగా అవకాశాలు రావడం లేదు. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ఎప్పుటికప్పుడు లేటేస్ట్ ఫోటోస్ షేర్ చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన బ్లాక్ కలర్ శారీ ఫోటోస్ ఆకట్టుకుంటున్నాయి. ముద్ద మందారం సిగ్గు పడితే ఇంతందంగా ఉంటుందా అన్నట్లుగా కనిపిస్తుంది.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**